తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆరోగ్య రంగంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యం రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తోంది. ఆయుష్‌ను కలుపుకుని ఆరోగ్య రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.92,803 కోట్లు కేటాయించగా, 2022-23లో రూ.89,251 కోట్లు కేటాయించింది. ముందుటేడాది కంటే రూ.3,552 కోట్లు పెంచినట్లు కన్పించినా, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే కేటాయింపులు రెండు శాతం తగ్గాయి. ఈ ఆరోగ్య ఖర్చులు జిడిపిలో 0.3 శాతం, బడ్జెట్‌లో 2 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. ఈ కేటాయింపుల కోతను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వానికి సామాన్య ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ, బాధ్యత లేదన్నది స్పష్టమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆ దేశ జిడిపిలో కనీసంగా ఐదు శాతం ఆరోగ్యానికి కేటాయించాలని సూచించింది. కానీ ప్రభుత్వం ఏనాడూ ఆ దిశగా బడ్జెట్ కేటాయించలేదు. 'జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్' (ఎన్‌హెచ్ఎమ్‌పి)కు కేటాయింపుల తగ్గుదల పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రభావం చూపుతుంది. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ఇతర కీలక అంశాలను ప్రస్తుత బడ్జెట్‌లో విస్మరించింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి పథకాలకు 2022-23లో రూ.2,622 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24లో రూ.2,582 కోట్లకు కుదించింది. అంగన్వాడీ, పోషణ్ వంటి పథకాలకు పరిమితంగా రూ.291 కోట్లు కేటాయించింది. ఈ పథకంలోనే అంగన్వాడీ సేవలు, పోషణ అభియాన్, కౌమార బాలిక పథకం, జాతీయ శిశు సంరక్షణ పథకం వంటి ముఖ్యమైనవి వున్నాయి. ఈ బడ్జెట్‌లో 3.1 శాతానికి తగ్గింది. కోవిడ్ వ్యాక్సిన్లతో పాటు పలు ఆరోగ్య పరిశోధనలను చేపట్టిన ఐసిఎమ్ఆర్‌కు నిధులు తగ్గించింది. 2021-22లో ఐసిఎమ్ఆర్‌కు రూ.2,358 కోట్లు, 2022-23 రూ.2,198 కోట్లు కేటాయించింది. 17 శాతం నిధులు పరిశోధనలపై తగ్గించింది. ఈ ఏడాది కేటాయింపులు రూ.2359 కోట్లు. 2021-22 నాటి కేటాయింపులకు సమానంగా వుంది. కోవిడ్ కాలంలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) పథకం పేద, అణగారిన వర్గ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఘోరంగా విఫలమైంది. బీమా చెల్లింపులలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2021-22లో పిఎమ్‌జెఎవైకు రూ.6,400 కోట్లు కేటాయించి, రూ.3,115 కోట్లు ఖర్చుపెట్టింది. వాస్తవానికి పిఎమ్‌జెఎవై పథకం కింద 75 శాతం చెల్లింపులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నాయి. ప్రయివేటు ఆస్పత్రులకు ప్రజాధనం దోచిపెట్టే పిఎమ్‌జెఎవై పథకం కంటే, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచడానికి ఆ నిధులు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. జాతీయ టెలీ మెంటల్ హెల్త్ పథకాన్ని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిధుల సమస్యతో సరిగా నిర్వహించడంలేదు.ప్రభుత్వం ఐసిడిఎస్‌కు చేసిన కేటాయింపులను 2014-15తో పోల్చిచూసినప్పుడు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 'జాతీయ ఆరోగ్య మిషన్'కు రూ.1438 కోట్లు కేటాయింపులు తగ్గాయి. ఎన్‌హెచ్ఎమ్‌కు కేటాయింపులు తగ్గడంతో రాష్ట్రాలకు బదిలీ చేసే నిధులు తగ్గనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య సేవలు పేద కుటుంబాలకు అందని పరిస్థితి ఏర్పడనుంది. సురక్షిత మాతృత్వం, యూనివర్సల్ టీకా, వివిధ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలపై నిధుల కోత ప్రభావం పడనుంది.ఆరోగ్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత తగ్గుతున్నది. పరిశోధన రంగానికి ఆరోగ్య బడ్జెట్‌లో మూడు శాతం కేటాయించింది. 2020-21లో ఆరోగ్య పరిశోధనల వాస్తవ వ్యయం 3.8 శాతం కాగా, ఈ బడ్జెట్‌లో 3.1 శాతానికి తగ్గింది. కోవిడ్ వ్యాక్సిన్లతో పాటు పలు ఆరోగ్య పరిశోధనలను చేపట్టిన ఐసిఎమ్ఆర్‌కు నిధులు తగ్గించింది. 2021-22లో ఐసిఎమ్ఆర్‌కు రూ.2,358 కోట్లు, 2022-23 రూ.2,198 కోట్లు కేటాయించింది. 17 శాతం నిధులు పరిశోధనలపై తగ్గించింది. ఈ ఏడాది కేటాయింపులు రూ.2359 కోట్లు. 2021-22 నాటి కేటాయింపులకు సమానంగా వుంది. కోవిడ్ కాలంలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) పథకం పేద, అణగారిన వర్గ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఘోరంగా విఫలమైంది. బీమా చెల్లింపులలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2021-22లో పిఎమ్‌జెఎవైకు రూ.6,400 కోట్లు కేటాయించి, రూ.3,115 కోట్లు ఖర్చుపెట్టింది. వాస్తవానికి పిఎమ్‌జెఎవై పథకం కింద 75 శాతం చెల్లింపులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నాయి. ప్రయివేటు ఆస్పత్రులకు ప్రజాధనం దోచిపెట్టే పిఎమ్‌జెఎవై పథకం కంటే, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచడానికి ఆ నిధులు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. జాతీయ టెలీ మెంటల్ హెల్త్ పథకాన్ని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిధుల సమస్యతో సరిగా నిర్వహించడంలేదు. 2021-22లో రూ.20.46 కోట్లు ఖర్చు చేసింది. మానసిక ఆరోగ్య పథకాలకు ప్రోత్సాహం లేకపోవడంతో టెలీ మెంటల్ హెల్త్ ప్రారంభ లబ్ధి సమాజంలో కొన్ని ఉన్నత వర్గాలకే పరిమితమైంది. ఎన్‌హెచ్ఎమ్‌పి ప్రారంభించిన చాలా ఏళ్ల తరువాత కూడా ఈ అంతరం కొనసాగుతున్నది. ఆయుష్మాన్ భారత్ కింద చేసిన కేటాయింపులలో అధిక భాగం ఖర్చు చేయడంలేదు. పబ్లిక్ హెల్త్ కేర్ డెలివరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. పెద్ద ఐ.టి కంపెనీలు, వాణిజ్య ఆరోగ్య బీమా కంపెనీలకు ప్రయోజనకరంగా ఈ పథకం వుంది. ఆరోగ్య రంగానికి ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు చూస్తే కోవిడ్ పాఠాల నుంచి గుణపాఠం నేర్చుకున్నట్లు లేదు. ప్రపంచ వ్యాపితంగా అనేక మంది శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు రాబోయే ఆరోగ్య ప్రమాదాలపై పలు హెచ్చరికలు, సూచనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ వైద్యాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ విధానాలు కొనసాగిస్తున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య పథకాలు, ప్రధాన ఆరోగ్య పరిశోధనా కార్యక్రమాలు కల్గిన ప్రధాన జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్‌ను బలోపేతం చేసే ప్రజారోగ్య వ్యవస్థకు నిధులు పెంచాలి. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చాలి. అప్పుడే ప్రజలకు మేలు.

# ఎన్నికలలో పోటీ చేయడానికి సిపిఎం సన్నద్ధం

### – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి వెల్లడి



నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): రాబోయే ఎన్నికలలో సిపిఎం పార్టీ అన్ని నియోజకవర్గాలలో పోటీకి సిద్ధమని కార్యకర్తలను సమయత్తం చేస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి వెల్లడించారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం నల్లగొండ నియోజకవర్గస్థాయి సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రంగారెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల బిజెపి పాలనలో దేశం అధోగతి పాలయిందని అన్నారు. దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో మత ఉన్మాదపు చర్యలకు పాల్పడ్డారని దేశాన్ని ఆదాని అంబానీ లాంటివి పెట్టుబడ దారులకు ప్రభుత్వ రంగ సంస్థలని ధారాధత్వం చేశారని అన్నారు. కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను కాల రాశారని అన్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం తుడిచి పెట్టేసిందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని దేశంలో రెండు పూటలా తిండి తినలేని పరిస్థితులకి పేదలని నెట్టివేసిందని ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించలేదని అన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాట చెప్పి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని అన్నారు దేశంలో భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సెక్యులర్ ప్రజాస్వామ్యం పదాలను తొలగించి ప్రశ్నించే వారిపైన దాడులకు ఉసిగొలుపుతుందని అన్నారు. మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని తుంగలో తొక్కిందని డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిందని, జ్యోతిష్యము మూఢనమ్మకాలు లాంటి పాఠాలలో ప్రవేశపెట్టడం దౌర్భాగ్యస్థితికి నిదర్శనం అని అన్నారు. భారతదేశంలో పత్రిక మీడియా స్వేచ్ఛలను హరించి వేసిందని అక్రమ దాడులు కొనసాగిస్తూ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ జర్నలిస్టులను జైలుకు పంపడం ఏమిటని ప్రశ్నించారు. వామపక్ష భావజాలం ఉన్న నాయకుల ఇండ్లపై దాడులు చేస్తూ భయపతాన్ని సృష్టిస్తుందని అన్నారు. సనాతన ధర్మం పేరా ప్రజలను అణిచి వేయడానికి ఉపయోగపడే చర్యలకు పూనుకుంటుందని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికలలో బిజెపి మతోన్మాద పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వేల శిలాఫలకాలు ఏమిటని ప్రశ్నించారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందారని అన్నారు నిరుద్యోగులకు నిరాశ చూపారని ఉద్యోగ నియామకాలలో అసంబద్ధమైన నిర్ణయాల వలన యువత అయోమయానికి గురయ్యారని టీఎస్పీఎస్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ ఎల్బీసీ సొరంగ మార్గానికి నిధులు కేటాయించకపోవడం దానిని పూర్తి చేయక పోవడం నిర్లక్ష్యానికి మూలమని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉన్న భూములను పట్టాలివ్వకుండా ధరణి పేరా తొక్కి పెడుతున్నారని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసన్, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణ రెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శిలు నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, శ్రీకర్, జిల్లా అంజయ్య, కొండ వెంకన్న, దొండ కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, బొల్లోజు భారతమ్మ, కానుగు లింగస్వామి, యాదయ్య, గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, అద్దంకి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### – మేయర్ కావ్య
### – ప్రతి డివిజన్ కు 12 లక్షల కేటాయింపు
### – మున్సిపల్ కార్యాలయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతి



జవహర్ నగర్, అక్టోబర్ 5 (తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందంజలో ఉండేందుకు నా వంతు కృషి చేస్తానని మేయర్ మేకల కావ్య అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మేయర్ కావ్య అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. మున్సిపల్ పరిధిలోని ప్రతి డివిజన్ కు డ్రైనేజ్ సమస్య కోసం 10 లక్షలు డివిజన్ అభివృద్ధి కోసం 2 లక్షలు కేటాయించడం జరిగింది, అదేవిధంగా మున్సిపల్ కార్యాలయానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయాలని కౌన్సిల్ ఆమోదం తెలిపారు. అనంతరం మేయర్ కావ్య మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జవహర్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఆర్ ఓ ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దఅంబర్ పేట్ లో పెద్ద ఎత్తున నిధులతో అభివృద్ధి





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 05 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలోని పలు(2,3,4,5, 6,23) వార్డుల్లో పర్యటించి ?9.5కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాయిని సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



హనుమకొండ, అక్టోబర్ 05 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ 48 వ డివిజన్ దర్గా కాజీపేటకు చెందినా సుమారు 50 మంది యువకులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి సాదరంగా ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెరాస పాలనకు విసుగు చెందిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు, తెరాస నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్తితి లేదు, ఎన్నికల సందర్భంగా కేసీఆర్ నిరుద్యోగులకు, పట్టభద్రుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. ఇంటికో ఉద్యోగమన్న కే.సి.ఆర్. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కాయి, గ్రేటర్ డివిజన్లలో అభివృద్ధి చేసిందేమీ లేదని, డివిజన్లలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ, కే.సి.ఆర్ కు గుడ్ బై చెప్పడానికి ప్రజలు రెడీ గా ఉన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుంటి రాము, మదన్ విజయ్, గబ్బెట సెల్వన్, గబేట విజయ్, గబ్బెట వినయ్, దుగ్గిమ్మూడి సుధాకర్ రెడ్డి, మాలోత్ భీమ, జోసెఫ్ రెడ్డి, బి రాకేశ్, వెంకట్ నారాయణ, రఘునాద్ సర్, పి రాజు, ఎల్.రవి, రోహిత్ నిఖిల్ సింగ్, కుమార్ అమీర్, యూసఫ్ చారి, రకాష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్.కే. అమర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, మట్టడ కుమార్, లావుద్య రవి, లెంకలపల్లి శ్రీనివాస్, ఏం. వేణు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల రిజర్వేషన్లను వెంటనే తేల్చాలి

### – మె పా జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ



ఆలేరు, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏ లోకి చేర్చాలని అనేక సంవత్సరాలుగా ముదిరాజ్ లు పోరాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ముదిరాజ్ కులానికి చెందిన యువతి యువకులు తీవ్రంగా నష్ట పోవుచున్నారని తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిన్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ముదిరాజ్ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజులను బిసి డి లో ఉంచడం వలన భవిష్యత్తులో మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# యువతకు ఇస్తామన్నా నిరుద్యోగ భృతి, ఉద్యోగాలపై మాట్లాడాలి

### కేటీఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేసిన డివైఎఫ్ఐ



హనుమకొండ, అక్టోబర్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతిని 3016లు ఇస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో బిఆర్ఎస్ ప్రకటించిందని, హైదరాబాద్ నుంచి వరంగల్ వరకు పారిశ్రామిక కారిడార్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని హనుమకొండ పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్ దానిపై మాట్లాడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. హనుమకొండ రాంనగర్ లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ పర్యటనకు వస్తున్న కేటీఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో యువతకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, హామీలతో పబ్బం గడిపిందని, మళ్లీ ఎన్నికల్లో గెలవడం కోసమే హడావిడిగా ప్రకటనలు చేస్తుందని, వరంగల్లో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని, ప్రారంభించేసి వదిలిపెట్టారు తప్ప, ఇప్పటికీ దానిమీద ప్రస్తావన లేదని, హనుమకొండ నగరంలోని ఎప్పుడో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను ఇప్పటివరకు ఎందుకు పంచడం లేదని, చాలామంది నిరుపేదలు ఎండకు ఎండి వానకు తడుస్తూ వాటి చుట్టూ గుడిసెలు వేసుకొని దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, మిగతా చోట్ల ప్రారంభం చేసి ఇక్కడ మాత్రం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో చాలామంది డిఎస్సీ కోసం ఎదురు చూస్తుంటే నామమాత్రమైన డీఎస్సీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంది.

ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, మెగా డీఎస్సీ ని నిర్వహించాలని, టీఎస్పీఎస్ బోర్డు ప్రక్షాళన చేయాలి. ప్రతి నియోజక వర్గానికి గురుకులాలు ఏర్పాటు చేశామని ఆర్భాటంగా చెప్పే ప్రభుత్వం వాటికి సొంత భవనాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్మెంటు రాక ఇబ్బందులు పడుతుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ వీటిపై స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డివైఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు యం. చందు,ఓ .చిరంజీవి సతీష్, కర్ణాకర్ అనీల్ లు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం చేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి



రాజాపేట, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): రాజాపేట గ్రామంలో మరణించిన డప్పు కళ్యాణి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ గురువారం 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి మానసికంగా ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రాజు,రమేష్,కనకయ్య,రాజయ్య, శ్రీశైలం, యాదగిరి, కర్ణాకర్, వెంకటేష్, సిద్ధులు, లక్ష్మణ్, మహేష్, వీరస్వామి, లక్ష్మయ్య, పురేందర్, నరసింహ, వేణు, బాబు, నాగరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.


# దశదినకర్మలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిశంకర్ గౌడ్



ఆలేరు, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణంలోని కమలమ్మ జనార్ధన్ గార్డెన్లో రిటైర్డ్ లెక్చరర్, తెలంగాణ జెఎసి ఆలేరు కన్వీనర్ సుంకరి సత్యనారాయణ గౌడ్ దశదిన కర్మకి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరి శంకర్ గౌడ్ నాయకులతో కలిసి హాజరై, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆలేరు పట్టణ బిజెపి అధ్యక్షులు బడుగు జాహంగీర్, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలో రాణించాలి

పెబ్బేరు, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి లక్ష్యసాధనకు కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ గౌడ్ అన్నారు. గురువారం పెబ్బేరు మండల కేంద్రంలోని మాంటిసోరి ప్లే స్కూల్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోకో ఆటో పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల కేంద్రంలో (ఎస్ జీ ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ,17 విభాగంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో అక్షయ్, ప్రణవ్ సాయి, నందిని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి




క్రీడా పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి మహేష్, ఉపాధ్యాయురాలు అంభిక, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు భరోసా

**– నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి భరోసా ను ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని 6వ వార్డ్ మెట్టుపల్లి లో రంగం రాములు గుండెపోటుతో మరణించారు. మరియు 10వ వార్డులో రేగు భగవంతు



అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి వేరువేరుగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. పార్థివ దేహాలకు వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి వారి కుటుంబాలకు తీరని లోటని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రేగు భగవంతు కుటుంబానికి ఆర్థిక సహాయం ను చేశారు. ఆయన వెంట 6వ వార్డు కౌన్సిలర్ కంచె రాఘవేంద్ర, 10వ వార్డ్ బిఆరెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ ఎస్ నారాయన్ రెడ్డి జన్మదిన వేడుకలు







పెద్దేముల్, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): పెద్దేముల్ మండలం, మంబాపూర్ గ్రామంలో పేద్దేముల్ బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంబాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమనులు పాల్గొని ఘనంగా జన్మదినన్ని తెలిపారు. అదే విధంగా మంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ నారాయన్ రెడ్డి అన్న యువసేన ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు కూడా పంపిణీ చేశారు. విద్యార్థులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్ శ్రవణ్ కుమార్, నారాయణ రెడ్డి అన్న యువసేన యువ నాయకులు పి.నాగేందర్, సయ్యద్ ఇబ్రహీం, కోటపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి అంజయ్య,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జి.యేసు, టి.యేసు, డి గోపాల్ రెడ్డి, చెక్క రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ నారాయణ, కుర్వ వెంకటయ్య, తేరువటి నరసింహులు, తలారి రాములు, జి రత్నం, టి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

జవహర్ నగర్, అక్టోబర్ 5 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన స్థానిక పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ ఇంతకుముందు స్థానికులు కాకుండా ఎక్కడి వారికో ఇక్కడ కేటాయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న జవహర్ నగర్ నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేసిన మంత్రి మల్లారెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జవహర్ నగర్ పేదలకు మాత్రమే ఇక్కడ ఇండ్లను కేటాయించాలని ఆయన కోరారు.




ఈ కార్యక్రమంలో స్వరూప, రాజేశ్వరి, నరసింహులు, రాజు, కవిత, మల్లిక, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇటికాల చిరంజీవి సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూరు, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో ఇటీవల గొలుసుల యాదగిరి యాదవ్ మరణించారు. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఇటికాల చిరంజీవి సహకారంతో బాధిత కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల సుధాకర్ రెడ్డి, బొనుగా వెంకటరెడ్డి గొలుసుల గురుమూర్తి, ముక్కముల నర్సయ్య, చిప్పలపల్లి యాదగిరి, ముక్కామల బిక్షం,



సూరారం గోపాల్ స్వామి, చిప్పలపల్లి వెంకన్న, యూత్ నాయకులు బండారు ఉపేందర్, గొలుసుల వెంకన్న, ముక్కామల యాదగిరి, చిప్పలపల్లి మహేష్, సూరారం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం లో బతుకమ్మ చీరల పంపిణీ

**– హాజరైన పల్లె సంతోష్ గౌడ్**



రాజాపేట, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, రఘునాథపురం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజపేట మండలం యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ అంటే సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు ఆడపడుచులు అందరికీ చీరల పంపిణీ చేయడం ద్వారా నేత కార్మికులకు జీవనోపాధి కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కట్టుకోవడం ఒక కల కాగా అందుకు అనుగుణంగా సీఎం కేసీఆర్ మహిళల పేరుణ ఇల్లు కట్టుకోవడానికి 3 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమని చన్నీళ్ళకు వేడి నీళ్లు తోడు అన్నట్లుగా కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం సహాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, వార్డు మెంబర్లు బొమ్మ నరేష్, బత్తెం సిద్ధిరాములు, బల్ల మురళి, కలకుంట్ల కరుణాకర్, బిఆర్ఎస్ నాయకులు కటకం పెద్ద వెంకటేశం, బోగ రాజు, కటకం చిన్న వెంకటేశం, గుర్రం సిద్ధిరాములు, కలకుంట్ల పోచయ్య, పులి నవీన్, బత్తెం కనకరాజు, ఎర్ర శ్రీశైలం, పిట్టల వెంకటేష్, గొర్రెంకల సాయి, కర్రె కిషన్, తుంగ అక్షయ్, గ్రామ మహిళలు, పాల్గొన్నారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి





యాచారం, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని యాచారం మండలంలోని గున్ గల్ గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని క్రీడా ప్రాంగణాలున్న గ్రామాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక రకాల పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపిపి సుకన్య, జడ్పిటిసి జంగమ్మ, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ గౌడ్, బాషా, నాయకులు, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలి

**– అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులకు సూచన**



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, రేపటి నుండి ప్రారంభించే "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" ఏర్పాట్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం పరిశు



భ్రంగా, వేడిగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మండల విద్యాశాఖ అధికారులు నాగవర్ధనరెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ జేఏసీ పిలుపు....ఆర్టీసీ పరిరక్షణ- కార్మికుల త్యాగాల దినం

**– ఆర్టీసీ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు**
**– జేఏసీ నాయకులు ఏ.కృష్ణయ్య, బీకె.విశ్వనాథ్**

వనపర్తి టౌన్, అక్టోబర్ 05 (తీన్మార్ న్యూస్): జేఏసీ పిలుపు మేరకు వనపర్తి బస్ డిపో వద్ద ఆర్టీసీ అమరవీరులకు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల త్యాగాల దినం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వనపర్తి డిపో ఆర్టీసీ జేఏసీ నాయకులు ఏ కృష్ణయ్య, బికే విశ్వనాథ్ లు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీ కార్మికులకు వేతన పెంపుదల చేయాలని ఇంకా అనేక డిమాండ్లతో కూడిన సమ్మెను అక్టోబర్ 05 2019 లో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కానీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అసాధ్యమని ప్రభుత్వం ప్రకటన చేయడంతో మనస్థాపాకి గురైన ఆర్టీసీ కార్మికులు 32 మంది ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. ఆలస్యంగా నైనా స్పందించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. వేతన సవరణ, పని పరిస్థితుల్లో మెరుగుదల కోసమే ప్రభుత్వంలో విలీనం కావాలని అమరవీరులు కోరుకున్నారని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల రావలసిన రెండు వేతన సవరణలు



చేయడంతో పాటు, పని పరిస్థితులు మెరుగుపరచడం ద్వారానే అమరుల ప్రాణ త్యాగాలు ఫలప్రదం అవుతాయని ఆయన అన్నారు. విలీనం కన్నా పరిష్కరించాల్సిన అంశాలను చాలా ఉన్నాయి. పెండింగ్ లో ఉన్న ఆర్థికపరమైన డిమాండ్ పరిష్కరించాలని ఈనెల 7వ తారీకు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని, ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది హనుమంతు నాయక్, బలరాం, కేఎంపిఎల్ రమేష్, జేఏసీ నాయకులు కె.శ్రీనివాసులు, ప్రదీప్, మహిళా కండక్టర్ రేణుక, మెకానికులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగారం మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపేట, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని సింగారం గ్రామ మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ను మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు, సింగారం గ్రామ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మహేంద్ర యువసేన గ్రామ అధ్యక్షుడిగా తాడెం కిషన్, ఉపాధ్యక్షులుగా జోగు యాదగిరి, సెక్రెటరీ జనరల్గా జాప జీవన్, ప్రధాన కార్యదర్శి గా ఇద్దల మహేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొన్నె నరేష్, కార్యదర్శిగా మేరమైన వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా మన్నె మధురం, కటికాల సత్తి, ఆకుల కుమార్, జాపా అనిల్, కటికల గణేష్, వంపు మహేందర్, వంపు రాజేష్, ముడుగుల రాహుల్, గుర్రాల నవీన్, జాప స్వామి, గుంటి అశోక్, వంపు అరవింద్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షులు కొండ పండరి, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, మిల్క్ చైర్మన్ జాప మల్లేశం, గ్రామశాఖ సెక్రెటరీ



జనరల్ నాగపురి కర్ణాకర్, యువజన అధ్యక్షులు కొవ్వూరి నవీన్ రెడ్డి, మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ల భానుచందర్ రెడ్డి, గజ్వేల్ కనకయ్య, మండల కార్యదర్శి బోనాల వెంకటేశం, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగా మహేష్, మహేంద్ర యువసేన పట్టణ ఉపాధ్యక్షులు దోమల పాండు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

రాజాపేట, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని కొత్తజాల గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన తెలుగింటి ఆడబిడ్డలకి బతుకమ్మ చీర ప్రతి ఇంటి ఆడపిల్లలకి ఒక తోబుట్టుగా బతుకమ్మ కానుకగా చీర పంపిణీ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్, ఆధ్వర్యంలో నియోజవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం బతుకమ్మ చీరలు గ్రామ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, విబికే, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ, ప్రయివేట్ ఐటిఐ లలో 5వ విడత అడ్మిషన్లు ప్రారంభం

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించి ఐటిఐ ప్రవేశాల కోసం 5వ విడత అడ్మిషన్లకు తేదీ: అక్టోబర్ 01 నుండి 08 వరకు వెబ్సైట్ http://iti.telangana.gov.in నందు దరఖాస్తులు స్వీకరించబడునని అర్హులై 10వ తరగతి పాసైన అభ్యర్థులు ఆన్లైన్ లో అప్లై చేసుకోగలరు. అప్లై చేసుకున్న తరువాత అభ్యర్థులకు అలాట్ అయినా ఐటిఐ ట్రేడ్ కల్గిన అలాట్మెంట్ కాపీతో పాటు ఒరిజినల్ సెర్టిఫికెట్స్ 09వ తేదీ రోజున అలాట్ అయిన ఐటిఐ లలో సమర్పించి ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇంఛార్జి ప్రిన్సిపల్ సుజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలను అందించండి

**– వాజేడులో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించిన పీఓ**





వాజేడు, అక్టోబర్ 05 (తీన్మార్ న్యూస్): వాజేడు మరియు వెంకటాపురం మండలాల్లోని షెడ్యూల్ తెగల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు కొత్తగా మంజూరైన గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ITDA ఏటూరునాగారం శ్రీ అంకిత్, IAS హాజరయ్యారు. 2023–24 విద్యా సంవత్సరానికి గాను వెంకటాపురం వాజేడులో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు కొత్తగా మంజూరైన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల స్థాపనకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రాజెక్ట్ ఆఫీసర్ ITDA ఏటూరునాగారం పోస్ట్ హాస్టల్ భవనంలో కొత్తగా మంజూరైన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను వాజేడులో తాత్కాలికంగా ప్రారంభించి, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పునరుద్ధరించబడిన మొత్తం తరగతి గదులు మరియు వసతి గృహాల గురించి అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌ని పరిశీలించి, వంటగది పాత్రలు, ప్లేట్లు మరియు గ్లాసులు మొదలైన వాటి లభ్యతపై ఆరా తీశారు మరియు విద్యార్థుల కార్యకలాపాలు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని, పాఠశాల ఆవరణలో వంటగది మరియు పారిశుధ్య ఏర్పాట్లపై వంట మనుషులు మరియు కార్మికులకు మార్గనిర్దేశం చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అందుబాటులో ఉన్న అధ్యాపకులు, స్థానిక స్థలాలు, బోధించే సబ్జెక్టులపై ప్రిన్సిపాల్‌తో ఆరా తీసి విద్యార్థులకు తగిన నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. కొత్తగా చేరిన 5, 6వ తరగతి విద్యార్థులతో మమేకమై స్వస్థలాలు, గతంలో ఎక్కడ చదువుకున్నారో తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు పుస్తకాలు, బెడ్‌షీట్లు, దుప్పట్లు పంపిణీ చేసి విద్యార్థులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీమతి. ఎ.వి. రాజ్యలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి శ్రీ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్రీమతి. రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్న

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- మంత్రి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ హస్తంలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- ఈసీ తక్షణమే ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి
- నకిరేకల్ లో భారీ ఎన్నికల సన్నాహక ర్యాలీ





నల్లగొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 05(తీన్మార్ న్యూస్): వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గ్రామాల కు అత్యధిక నిధులు కేటయించాలని, పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం అధికార దుర్వినియోగమేనని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్, నకిరేకల్ లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన అనంతరం మీడియా తో మాట్లాడారు. మంత్రి వ్యాఖ్యలపై త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తం ఉన్నట్లు ఆరోపిoచారు. తక్షణమే ఎన్నికల సంఘం మంత్రిపై చర్యలు తీసుకొని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా నివారించాలన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా అధికార బీఆర్ఎస్ నేతలకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రకటించే తాయిళాలకు ప్రజలు మోసపోవద్దన్నారు. ప్రతిపక్ష నేతల ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని అన్నారు. మునుగోడు, నకిరేకల్ నియోజక వర్గాల్లో ఉన్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించే చర్లగూడెం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం మీనామీషాలు లెక్కిస్తుందని, తక్షణమే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.
నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదన్నారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో భూసేకరణ జరుగలేదన్నారు. మూసీ ప్రాజెక్టు ఆధునీకరణ చేయలేదన్నారు.పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాలువలు పట్టించుకో వడంలో పాలకులు విఫలమయ్యార న్నారు. ఐటిపా ముల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మించడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. సూర్యాపేటలో బీసీ నేత జానయ్యను చంపేందుకు మంత్రి జగదీష్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని, జానయ్య ప్రాణాలకు హాని జరిగితే బీఎస్పీ శ్రేణులు రాష్ట్రాన్ని



అగ్నిగుండం చేస్తామన్నారు. సూర్యాపేటలో ఉన్నత విద్యావంతురాలైన మేడి ప్రియదర్శిని నకిరేకల్ లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



# పట్టు తప్పిన ప్రోత్సాహకాలు




గొల్లప్రోలు:ఏడాది కాలంగా పట్టుగూళ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలూ లేవు. రెండేళ్లుగా పట్టు పురుగులు పెంచే షెడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో అందించే రాయితీ సొమ్మూ రైతులకు చెల్లించడం లేదు. కాకినాడ జిల్లాలో 850 మంది పట్టు రైతులకు రూ.80 లక్షలు ప్రోత్సాహక సొమ్ము అందించాల్సి ఉంది. బైవోల్టిన్ పట్టు గూళ్లు పండించే రైతులకు కేజీకి రూ.50 చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహక సొమ్మును అందిస్తుంది. గత ఏడాది మార్చి వరకే ఈ సొమ్మును అందించారు. ఏప్రిల్ నుంచి ఈ సొమ్ము అందడంలేదు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోనే 250 మంది రైతులకు ప్రోత్సాహకాల సొమ్ము అందించాల్సి ఉందని స్థానిక రైతులు తెలిపారు. పెట్టుబడులు పెరిగాయి. పట్టుగూళ్లను దూర ప్రాంతాల మార్కెట్‌కు తరలించాల్సి ఉంటుంది. అందుకు రవాణా వ్యయం అధికంగా ఉంటుంది. పట్టుగూళ్ల నుంచి దారం తీసే రీలర్లకు ప్రభుత్వ ప్రోత్సహక సొమ్మును అందించక వారూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కేజీ సిల్క్‌కు రూ. 150 చొప్పున ప్రభుత్వం రీలర్లుకు ప్రోత్సాహక నగదును అందిస్తుంది. అధికారులకు విన్నవించినా స్పందనలేదని వారు వాపోయారు. జిల్లాలో 850 మంది పట్టు రైతులకు గత ఏడాది ఏప్రిల్ నుంచి రూ. 80 లక్షలు ప్రోత్సాహకాల సొమ్ము చెల్లించాల్సి ఉంది. సాధారణ, ఏఆర్ఎం కేంద్రాల రీలర్లుకు 2021 నుంచి రూ. 78 లక్షలు ప్రోత్సాహకాల సొమ్ము చెల్లించాల్సి ఉంది. రైతులకు సొమ్ము చెల్లింపు కోసం ప్రతిపాదనలు పంపాం. పట్టుపురుగులు పెంచేందుకు షెడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో రూ.3 లక్షలు చొప్పున చెల్లింపు రెండేళ్లుగా నిలిచిపోగా ఈఏడాది నుంచి తిరిగి ప్రారంభించారు. ఉపాధి పథకంలో రూ.3 లక్షలు, సెంట్రల్ సిల్క్ బోర్డు రూ. 3 లక్షలు చొప్పున షెడ్డు నిర్మాణానికి రైతులకు రాయితీగా లభిస్తుంది.

# సరోవర పనుల్లో సాగదీత



చిత్తూరు: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చెరువులను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు గతేడాది ఏప్రిల్‌లో అమృత్ సరోవర్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో పనులు ప్రారంభించినా ఆశించిన ఫలితాలు దక్కలేదు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో కొత్తగా చెరువుల తవ్వకం చేపట్టి నీటి నిల్వలు పెంచడం దీని ఉద్దేశం. కాగా రాష్ట్ర ప్రభుత్వం పనుల పూర్తిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో ఇటు కూలీలకు ఉపాధి దొరక్క అటు పనులు పూర్తికాక పథకం నీరుగారుతోంది. ఉమ్మడి జిల్లాలో 496 చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో 171 చెరువుల పనులు ప్రారంభించగా 84 పూర్తిచేశారు. గతేడాది ఏప్రిల్‌లో పథకానికి శ్రీకారం చుట్టి ఆగస్టు 15న ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారు. ఒక్కో చెరువులో ఎకరం పైగా వీలునుబట్టి తీసుకోవాల్సి ఉంది. దీనికి బండ్ ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండేలా చూడాలి. దీనికి చుట్టూ మొక్కల పెంపకం చేపట్టాల్సి ఉంది. రెండు జిల్లాల్లో పనులపై పాలకులు పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. ఉన్న నిధులు సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు. ప్రతి చెరువుకు రూ.10 లక్షల నుంచి ప్రాంతాన్ని బట్టి అంచనాలు పెంచుకోవడానికి వెసులుబాటు ఉంది. నరేగా నిధులకు ఇబ్బంది లేకుండా కేంద్రం చర్యలు తీసుకుంది. నగరి మండలంలో 11 చెరువులను ఎంపిక చేయగా రెండు పూర్తిచేశారు. కావేటిపురంలో రెండింటికి ఒకటే పూర్తిచేశారు. గుండ్రాజుకుప్పం, మడిపాల తదితర గ్రామాల్లో పనులు పూర్తిచేయలేదు. పెదపంజాణిలో 11 చెరువులకుగాను రెండుచోట్ల పనులు కాగా పెనుమూరులో ఏడు చెరువులకుగాను ఒక్కటే పూర్తిచేశారు. మరో మూడుచోట్ల పురోగతిలో ఉన్నాయి. ఎంపిక చేసిన ప్రాంతాల్లో చెరువుల నిర్మాణ పనులు వేగవంతం చేస్తాం. పంటకోతలు పూర్తయిన ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించి త్వరలో పూర్తయ్యేలా చూస్తాం.

# తరుముతున్న ఆపద



కాకినాడ :సుదీర్ఘ సాగర తీరం.. ప్రకృతి సిద్ధ మడ అడవులు.. గోదావరి కడలిలో కలిసే సంగమ ప్రాంతం.. జీవవైవిధ్యానికి ఆలవాలమై.. ప్రకృతి రమణీయత ఉట్టిపడే ప్రదేశాలివి.. సరీసృపాల్లో ప్రాచీనమైన సముద్ర తాబేళ్లకు ఈతీరమే అనువైనది. ఏళ్లుగా ఆహార అన్వేషణకు, సంతానోత్పత్తికి తీరానికి వస్తున్న తాబేళ్లకు రక్షణ కరవుతోంది. తాబేళ్ల మృత కళేబరాలు ఒడ్డుకు కొట్టుకొస్తుండడం కలవరపెడుతుంటే.. ఏటా డిసెంబరు ఆఖరు నుంచి సంతానోత్పత్తి కోసం తీరానికి వచ్చి గుడ్లు పెడుతున్న తాబేళ్ల సంరక్షణ సమర్థంగా సాగకపోవడం విమర్శలకు తావిస్తోంది. కోరుకొండ మండలం బూరుగుపూడి చెక్‌పోస్టు వద్ద అటవీ శాఖ తనిఖీల్లో తాబేళ్ల అక్రమ రవాణా గుర్తించారు. 16 బ్యాగుల్లో 450 తాబేళ్లు ఒడిశాకు తరలిస్తుండగా వ్యాను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. అంతర్వేది నుంచి కాకినాడ తీరం వరకు చనిపోయిన తాబేళ్లు ఒడ్డుకు కొట్టుకొస్తున్నాయి. తీరంలో చమురు కంపెనీలు, ఇతర పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధిచేయకుండా పైపుల ద్వారా సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నాయి. సీఆర్‌జడ్ పరిధిలో రొయ్యల అక్రమ సాగుతో కాలుష్యం, దుర్వాసన వేధిస్తున్నాయి. కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో 161 కి.మీ. సాగర తీరం ఉంది. గతంతో పోలిస్తే కాలుష్య తీవ్రత పెరిగింది. కాకినాడ, కోనసీమ, తూ.గో. జిల్లాల్లో ఎక్కడా వ్యర్థాల శుద్ధికేంద్రాలు లేక గృహ, వాణిజ్య వ్యర్థాలు నేరుగా కాలువలు, గోదావరి, కడలిలో కలిసిపోతున్నాయి. పలు పరిశ్రమలు వ్యర్థాలను నేరుగా వదలడమూ అనర్థానికి కారణమే. ఇటీవల కాకినాడ, సఖినేటిపల్లి, మలికిపురం, మామిడికుదురు, అల్లవరం పరిధిలోని తీర ప్రాంతంలో తాబేళ్ల మృత కళేబరాలు దర్శనమిస్తున్నాయి. సీఆర్‌జోడ్ నిబంధనల ఉల్లంఘనతో ఏర్పాటైన ఆక్వా చెరువులు, ఓఎన్‌జీసీ ఇతర పారిశ్రామిక వ్యర్థాల ఫలితమే ఇదని సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలేనికి చెందిన ఎన్ఆర్ఐ వెంకటపతిరాజు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు తాజాగా ఫిర్యాదు చేశారు. ఏటా తీర ప్రాంతానికి ఆలివ్ రిడ్లీ తాబేళ్లు వస్తుంటాయి. ఒక్కొక్కటి ఒకేసారి 90–165 గుడ్లు పెడుతుంది. అడుగున్నర లోతున గొయ్యి తవ్వి.. అందులో గుడ్లు పెట్టి.. 40–60 రోజుల్లో గుడ్లు పొదిగి సముద్రంలోకి వెళ్తాయి. ఇక్కడ పుట్టిన తాబేళ్లు క్రమం తప్పక ప్రతి పదేళ్లకోసారి ఇక్కడికే వచ్చి సంతతి వృద్ధిచేసుకుంటాయి. అలివ్ రిడ్లీ తాబేళ్ల రాక సంఖ్య తగ్గడం.. భద్రత కరవవడంపైనా ఆందోళన నెలకొంది. ఉప్పలగుప్తం మండలం వాసాలతిప్ప, ఎస్.యానాం, కాట్రేనికోన మండలంలో గచ్చకాయలపొర, కాట్రేనికోన తీరాల్లో తాబేళ్ల సంరక్షణ కేంద్రాలున్నాయి. రెండు జిల్లాల్లో తీర ప్రాంత మండలాలు 15 ఉంటే.. స్వరక్షణ కేంద్రాలు మూడింటికే పరిమితం అయ్యాయి.

## మురుగు,తాగునీటి

# పైపులు ఒకేచోట!

అమరావతి:అప్పట్లో ఆ నీళ్లు తాగి 18 మంది చనిపోయారు. ఆ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనమైంది. డ్రైనేజీ కలిసిన నీళ్లు తాగి అంతమంది చనిపోతే యంత్రాంగం పర్యవేక్షణ లేదా? పైపులు తరచూ పరిశీలించటం లేదా అని తీవ్రమైన విమర్శలు వచ్చాయి. దాని నుంచి ఏ మాత్రం నగరపాలక సంస్థ గుణపాఠాలు నేర్చుకోలేదనటానికి తాజాగా వికాస్‌నగర్‌లో నిర్మాణమే ఉదాహరణ. మొదటి లైన్ శివారు(వాటర్ ట్యాంకుల వద్ద)లో తాగు, డ్రైనేజీ నీళ్లు కలిసిపోయేలా అక్కడ కల్వర్టులు, మురుగుకాల్వల నిర్మాణాలు చేశారు. సుమారు 30 వేల మందికి పైగా ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్ విషయంలో ఏమాత్రం ఇంజినీరింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోలేదు. తాగునీటిపైపు లైన్ తొలిగించి పనులు చేద్దామనే ఆలోచన కూడా చేయలేదు. లీకులు ఏర్పడితే తాగు, డ్రైనేజీ నీళ్లు కలిసి సరఫరా అయ్యే పరిస్థితి లేకపోలేదు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం మరుగునీటి కాల్వలు, భారీ కల్వర్టులు నిర్మిస్తున్నారు. ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూమిలోపల ఉన్న తాగునీటి పైపులైన్లు గుర్తెరగటం లేదు. వాటి పక్కనే డ్రైనేజీ కాల్వలు గుడ్డిగా కడుతున్నారు. కళ్లముందే తాగునీటి పైపులైన్లు కనిపిస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా వికాసనగర్, నవభారత్‌నగర్, జేకేసీ రోడ్, ఎస్‌వీఎన్ కాలనీలోని పలు చోట్ల డ్రైనేజీ కాల్వలకు సంబంధించిన కల్వర్టులు నిర్మించారు. వాటి కిందే తాగునీటి పైపులైన్లు ఉండటం గమనార్హం. కనీసం తాగునీటి పైపులైన్లకు భవిష్యత్తులో లీకులు ఏర్పడినా వాటిల్లోకి డ్రైనేజీ నీళ్లు చొచ్చుకురాకుండా ఉండటానికి కేసింగ్ పైపులు తొడిగి జాగ్రత్తలు తీసుకోవాలి. పనులు జరిగే ప్రదేశాల్లో ఏఈలు, డీఈలు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, సచివాలయాల్లో ఉండే ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మౌలిక సదుపాయాల కల్పన సెక్రటరీలు ఇలా ఎంతో మంది ఉన్నారు. ఇప్పటికీ పొన్నూరు రోడ్, పాతగుంటూరు తదితర ప్రాంతాల్లో కొన్నిచోట్ల తాగునీళు వాసన వస్తున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. చివరకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లకు ఇచ్చిన నీళ్ల బాటిల్స్ వాసన వస్తున్నాయని పాతగుంటూరుకు చెందిన మహిళా కార్పొరేటర్ ఒకరు ఆ నీళ్లు పారబోయించి తిరిగి కొత్త సీసాలు పెట్టాలని సూచించారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రహదారులు తవ్వేసి తిరిగి పునరుద్ధరించలేదు.

# సేవలు చేసినా.. వేతన కష్టాలే..!



చిత్తూరు: పలమనేరు పట్టణానికి చెందిన ఓ యువకుడు కరోనా సమయంలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఎంఎన్‌వోగా చేరారు. అప్పట్లో నెలకు రూ.12,500 ఇస్తామని ఆరు నెలలపాటు విధులు నిర్వర్తించాలని అధికారులు చెప్పడంతో ప్రైవేటు వైద్యశాలలో పని మానుకుని అక్కడ చేరాడు. తీరా చేరిన తర్వాత మూడు నెలలపాటు జీతాలే రాలేదు. ఇలాగే ఉంటే విధులకు రాలేనని చెప్పడంతో నెల జీతం జమ చేశారు. ఆరు నెలల తర్వాత తొలగించేటప్పుడు మరో రెండు నెలల వేతనం ఇచ్చారు. మిగతా మూడు నెలల జీతం ఎప్పుడు ఇస్తారో చెప్పాలంటూ తాజాగా చిత్తూరు డీఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి అధికారులను ప్రశ్నించారు. అతనితోపాటు ఇదే ఆసుపత్రిలో విధుల్లో చేరిన మరో 10 మంది సిబ్బంది, 10 మంది వైద్యులూ ఇలాగే ఇబ్బందులు పడుతున్నారు. కరోనా మహమ్మారి జిల్లాను వణికించింది.. రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కొవిడ్ మరణాలు సంభవించాయి. ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే ప్రజానీకం భయపడింది. అలాంటి పరిస్థితుల్లో వైరస్ బారిన పడిన వారికి చికిత్స అందించేందుకు వైద్యులు, సిబ్బంది ధైర్యంగా ముందుకు వచ్చారు. .గంటల పాటు పీపీఈ కిట్లలో ఉండి.. రోగులుండే వార్డులకు వెళ్లి నిరంతరం సేవలు అందించి సురక్షితంగా ఇళ్లకు పంపించారు. అటువంటి వైద్యులకు 45 రోజులు, వైద్య సిబ్బందికి మూడు– నాలుగు నెలల జీతం అందాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వారంతా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం చుట్టూ ఏడాదిగా తిరుగుతూనే ఉన్నారు. అరకొరగా ఇచ్చే వేతనానికి సంవత్సర కాలంగా నిరీక్షిస్తున్నామని వాపోతున్నారు. అధికారులను అడిగితే ప్రభుత్వం నుంచి డబ్బులు రానందున చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. కొవిడ్ మొదటి వేవ్ సమయంలో వైద్యులు, వైద్య సిబ్బందిలో కొందరిని ఆరు నెలలు, మరికొందరిని ఏడాది ఒప్పందంపై నియమించారు. అనంతరం కొందరిని రెండో వేవ్, మూడో వేవ్ వరకు పొడిగించారు. వేతనాలు ఆలస్యంగా జమ కావడంతో కొందరు విధుల నుంచి తప్పుకోవడంతో ఆ స్థానంలో కొత్తవారిని నియమించుకున్నారు. కొవిడ్ మూడో వేవ్‌లో 2021 ఆగస్టులో తీసుకున్నవారు 2022 జనవరి వరకు.. 2021 సెప్టెంబరులో తీసుకున్నవారు 2022 ఫిబ్రవరి వరకు విధులు నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా వైద్యులు, ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు, పారిశుద్ధ్య సిబ్బంది కలిపి సుమారు 400 మంది తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వర్తించారు. వైద్యులకు రూ.70వేలు, నర్సులకు రూ.24వేలు, ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలకు రూ.12,500 వేతనంగా నిర్ణయించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా రూ.17 కోట్ల వేతనాలకు చెల్లించాల్సి ఉండగా రూ.16 కోట్ల వరకు వచ్చినట్టు తెలుస్తోంది. మరో రూ.కోటికి సంబంధించిన బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ కావడంలేదు.

# రహదారి ముక్కలు.. చెక్కలు

చెన్నూరు : లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారి అనతికాలం లోనే అధ్వానంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ రోడ్డంతా ముక్కలుగా చీలిపోయింది. దశాబ్దకాలంగా నిత్యం వందలాది ఇసుక లారీలు వెళ్తుండటంతో రహదారి కుంగిపోయి ముక్కలవుతోంది. ఈ ముక్కల రోడ్డు మధ్యలో గడ్డి, మొక్కలు మొలకెత్తుతున్నాయి. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు నరకయాతన పడుతున్నారు. ఇదీ చెన్నూరు పట్టణంలోని గోదావరిరోడ్డు దుస్థితి.. ఇసుక అవసరాల నిమిత్తం సింగరేణి సంస్థ 30 ఏళ్ల వరకు అనుమతులు పొంది 2009లో చెన్నూరు గోదావరినదిలో ఇసుక తవ్వకాలు ప్రారంభించింది. ప్రతిరోజు వందలాది లారీల్లో ఇసుకను తరలించడంతో గతంలో నిర్మించిన సిమెంటు రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ద్విచక్ర వాహన చోదకులతో పాటు పాదచారులు కాలినడకన వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజ ల డిమాండ్ మేరకు 2015లో సింగరేణి అధికారులు సుమారు రూ. కోటితో సిమెంటు రహదారి నిర్మించారు. అయితే ఇసుక లారీల రాకపోకలతో ఎనిమిదేళ్లకే రోడ్డు అధ్వానంగా మారింది.. చెన్నూరులోని 63వ జాతీయ రహదారి నుంచి గోదావరి ఒడ్డు వరకు సిమెంటు రోడ్డును నిర్మించారు. జులై, 2015లో పనులు పూర్తికాగా ఏడాదికే రోడ్డుపై అక్కడక్కడ పగుళ్లు తేలాయి. ఆ సమయంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం రోడ్డంతా అధ్వానంగా మారింది. రెండు, మూడు ఇంచుల వెడల్పుతో రహదారిపై పగుళ్లు తేలడంతో వాహనాలు అదుపుతప్పుతున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక



పోవడంతోనే ఇసుకలారీలు వెళ్లడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం వందలాది సంఖ్యలో ఇసుక లారీలు వెళ్తుండటంతో రహదారి పగుళ్లు తేలి ముక్కలుగా మారింది. పగుళ్లు తేలి అధ్వానంగా మారిన రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనచోదకులు నరకయాతన పడుతున్నారు. వాహనాలు అదుపుతప్పి చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి మీదుగానే నిత్యం రైతులు తమ పంటచేన్లకు వెళ్తుంటారు. చెన్నూరు గోదావరి నది ఉత్తరవాహిని తీరం కావడంతో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. శివరాత్రి, ఏకాదశి, తదితర పర్వదినాల్లో వేలాదిమంది తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. గోదావరిరోడ్డు పూర్తిగా ధ్వంసంకావడంతో రాకపోకలు సాగించేం దుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెడల్పుగా పగుళ్లు తేలిన చోట్ల ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో గాయాలపాలవుతున్నాం. రాత్రివేళల్లో అయితే నరకయాతన పడుతున్నాం. అధికారులు స్పందించి కొత్తగా రహదారి నిర్మించాలి

# నాడు మురికికూపం.. నేడు సుందర రూపం





ఖమ్మం: మురికి కూపంగా మారి ఖమ్మంవాసులను దశాబ్దాలుగా పట్టి పీడించిన గోళ్లపాడు ఛానల్.. ఇప్పుడు నగర సిగలో మరో మణిహారంగా మారింది. కాల్వకు రెండువైపులా ఆక్రమణలు, చెత్తాచెదారంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లిన గోళ్లపాడు కాల్వ.. ఆధునికీకరణ పేరిట ముగ్ధ మనోహరంగా తయారైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన ప్రత్యేక నిధులు రూ.100 కోట్లతో నగరానికే వన్నె తెచ్చేలా గోళ్లపాడు ఛానల్ నిలుస్తోంది. ఆహ్లాదం, అందమైన ఫౌంటెయిన్లు, పచ్చదనంతో 10.6 కి.మీ. పొడవైన గోళ్లపాడు ఛానల్ పరిఢవిల్లుతోంది. ఈకాల్వ పొడవునా భూగర్భంలో ప్రత్యేకంగా మురుగునీటి వ్యవస్థ, పైన సుందరీకరణ పనులు చేపట్టారు. చిన్నారుల ఆటవిడుపు కోసం క్రీడా ప్రాంగణాలు, పార్కులు ఏర్పాటు చేశారు. కాల్వపై మొత్తం పది పార్కులు నిర్మించారు. వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, వాల్ ప్రాజెక్టులు, ఆక్యుపంక్చర్ పార్కులు, పదుల సంఖ్యలో పట్టణ ప్రకృతి వనాలు వెలిశాయి. వివిధ రకాలైన 5 వేల మొక్కలు నాటారు. షటిల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులను అందుబాటులోకి తెచ్చారు. అన్నిచోట్లా మొబైల్ టాయ్‌లెట్స్ ఉన్నాయి. రాత్రిపూట ఎల్ఈడీల వెలుగులతో గోళ్లపాడు ఛానల్ సరికొత్త అందాలు సంతరించుకుంటోంది. ఈ ఛానల్‌పై నిర్మించిన పార్కులకు వైతాళికులపేర్లు పెట్టడం మరో విశేషం. ప్రొ.జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, కాళోజీ, పుచ్చలపల్లి సుందరయ్య, పద్మశ్రీ వనజీవి రామయ్య, మహ్మద్ రజబ్ అలీ, మంచికంటి రామకిషన్‌రావుల నామకరణం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గోళ్లపాడు ఛానల్‌పై ఏర్పాటుచేసిన చెస్ పార్కు, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింక్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రష్యాలో మాదిరిగా ప్రత్యేక పరిజ్ఞానంతో రూపొందించిన చెస్ పార్కు అబ్బురపరుస్తోంది. పంజాబ్ నుంచి చెస్ కాయిన్స్ తెప్పించారు. కలెక్టర్ వీపీ గౌతమ్ ఆలోచనల నుంచి పుట్టిన ఈ చెస్ పార్కు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదు. రాష్ట్రంలోనే తొలి చెస్ పార్కుగా కితాబు అందుకుంటోంది. సుందరయ్య పార్కులో రూపొందించిన స్కేటింగ్ రింక్ ఆకట్టుకుంటోంది. 130 మీటర్ల పొడవుతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేశారు. ఇక్కడ పిల్లలకు స్కేటింగ్ పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సమయం స్వల్పం.. దరఖాస్తులు అధికం



పెద్దపల్లి:రెండు పడకగదుల ఇళ్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 20న తుది గడువు కాగా మొత్తం 1,494ఇళ్లకు 13,683 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 675 ఇళ్ల కోసం మొత్తం 7, 672 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 25 వరకు క్షేత్రస్థాయిలో ఆయా తహసీల్దార్ల పరిధిలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ, ఆర్థిక జీవన పరిస్థితులు పరిశీలించనున్నారు. జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వారీగా 10 బృందాలు ఏర్పాటు చేశారు. జనవరి 23న మంత్రి ఈశ్వర్ చేతుల మీదుగా మంథని పట్టణంలోని పోచమ్మవాడలో రూ.5.78 కోట్లతో 92 ఇళ్లలో 74 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇంకా 18 ఇళ్లు పంపిణీచేయాల్సి ఉంది. మిగిలిన చోట్ల ఎక్కడా ఇళ్లను పంపిణీ చేయలేదు. మండలాల వారీగా పూర్తి చేసిన ఇళ్లు వందల్లో ఉంటే దరఖాస్తులు వేలల్లో ఉన్నాయి. ఈ నెల 25వరకు పరిశీలన పూర్తి చేయాలని ఆయా అధికారులకు ఆదేశాలు రాగా తక్కువ కాలంలో అందరి ఇళ్లకు వెళ్లి సమగ్ర వివరాలు ఎలా సేకరిస్తారనేది ప్రశ్నగా మారింది. ఇళ్ల ఎంపికలోనూ కులాల వారీగా రిజర్వేషన్లు కేటాయించనుం డటంతో ఎవరికి ఎన్ని ఇళ్లు వస్తాయో అనేది అంతు చిక్కకుండా మారింది. దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేస్తాం. ఈ నెల 25 వరకు పరిశీలిస్తాం. అనంతరం మండలాల వారీగా గ్రామసభ నిర్వహించి అర్హులను గుర్తిస్తాం. తక్కువగా ఇళ్లు, ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులుండటంతో లక్కీ డ్రా తీసి కులాల వారీగా ఎంపిక చేస్తాం.

# స్వశక్తి సంఘాలకు సౌర వెలుగులు



జగిత్యాల:పెరుగుతున్న విద్యుత్తు బిల్లులతో నిరుపేదలకు భారంగా మారడం, సరఫరాలో అంతరాయంతో మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని స్వశక్తి మహిళా సభ్యులను గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహిస్తోంది. సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు ఇబ్బందులు ఉండవంటూ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్లపై వారు తమకు అవసరమైన సామర్థ్యం మేరకు సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొని విద్యుత్తు వినియోగిం చుకునే అవకాశముంది. ఇందుకు స్త్రీనిధి ద్వారా రుణాన్ని అందించడమే కాకుండా రాయితీ కూడా కల్పిస్తున్నారు. ఇప్పటికీ జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్తును వినియోగంలోకి తీసుకుని రాగా, మరిన్ని ఏర్పాటు చేసే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని మండలాల వారీగా 350 యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) సహకారంతో గ్రామాల్లో మహిళా సభ్యులకు యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 350 లక్ష్యానికి గానూ ఇప్పటికే 52 మంది యూనిట్లు ఏర్పాటు చేసేందుకు గుర్తించగా, జగిత్యాల మండలంలోని కల్లెడలో 8 యూనిట్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. మిగతా సభ్యులను ప్రోత్సహించేందుకు డీఆర్డీఏ ద్వారా మెప్మా, సెర్ప్ సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఆసక్తి కలిగిన మహిళా సభ్యులకు ప్రత్యేకంగా స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తుండగా, రాయితీ కూడా కల్పిస్తున్నారు. ఆసక్తి కలిగిన మహిళా సభ్యురాలికి 2 లేదా 3 కి.వా. సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ఫలకలను రాయితీపై మంజూరు చేసి ఇంటిపై ఏర్పాటు చేస్తున్నారు. రెండు కి.వా. సామర్థ్యం గల విద్యుత్తు యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్ల విద్యుత్తు సరఫరా అవుతుంది. 3 కి.వా. సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 12 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రతి నెల వారు వినియోగించుకునే విద్యుత్తుకు అనుగుణంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంటి అవసరానికంటే ఎక్కువ ఉత్పత్తి అయితే దానికి విద్యుత్తు శాఖ నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానిస్తారు. దీని ద్వారా మిగిలిన విద్యుత్తు ట్రాన్స్‌కో అధికారులు కొనుగోలు చేయనున్నారు. సౌర విద్యుత్తును మహిళా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. స్త్రీనిధి ద్వారా రుణాన్ని అందించడమే కాకుండా రాయితీ కూడా వర్తిస్తుంది. అంతేకాకుండా మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానించవచ్చు. విద్యుత్తు విక్రయించగా వచ్చే ఆదాయంతో సభ్యులు అయిదేళ్లలో స్త్రీనిధి రుణాన్ని చెల్లించొచ్చు. ఒకసారి యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్ల వరకు సౌర ఫలకలు పనిచేస్తాయి. అయిదేళ్ల వరకు గ్యారంటీ కూడా వర్తిస్తుంది.

# నేత కార్మికులకు దండిగా ఉపాధి




కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం బతకమ్మ పండగ కానుకగా మహిళలకు అందజేసే చీరల డిజైన్లు, ఉత్పత్తి లక్ష్యం ఖరారైంది. దీంతో నేత కార్మికులకు చేతినిండా ఉపాధి లభించనున్నది. ఈసారి ఆకర్షణీయమైన డిజైన్ల కోసం డాబీ, జకార్డ్ పరికరాలతో జరీ, రంగుల నూలుతో ఉత్పత్తి చేయనున్నారు. జిల్లా వస్త్రోత్పత్తి పరిశ్రమలోని 15 వేల మరమగ్గాలను చేనేత, జౌళిశాఖ ముందే గుర్తించింది. ఏటా టెస్కో (రాష్ట్ర చేనేత సహకార సంస్థ) ఇచ్చే ఆర్డర్లు ఈ సారి తెలంగాణ పవర్‌లూం, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీపీటీడీసీఎల్) నుంచి అందిస్తున్నారు. సేకరణ ధర మీటరుకు రూ.35.50లుగా నిర్ణయించారు. జిల్లా పరిశ్రమకు ఏడు నెలల ముందుగా చీరల ఆర్డర్లు వచ్చాయి. చీరలతో పాటు ఇతర ప్రైవేటు ఆర్డర్లు కూడా ఉంటాయి. దీంతో కార్మికుల కొరత ఏర్పడుతోంది. జిల్లాలోని నాలుగు వేల మంది కార్మికులున్నారు. వీరికి అదనంగా రెండు వేల మంది అవసరం. దీన్ని అధిగమించేందుకు ఇక్కడి వస్త్రోత్పత్తి దారులు ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి కార్మికులను జిల్లాకు రప్పిస్తారు. డాబీ, జకార్డ్ పరికరాలు అమర్చిన మరమగ్గాలపై డిజైన్లను బట్టి రోజుకు సగటున 6 లక్షల మీటర్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఒక్కో మరమగ్గంపై ఒక షిఫ్టునకు సగటున 25 మీటర్లు ఉత్పత్తి అవుతుంది. ఒక్కో కార్మికుడు సగటున నాలుగు మగ్గాలపై పని చేస్తాడు. రోజుకు రూ.900 వరకు కూలి గిట్టుబాటు అవుతుంది. చీరల కోసం ప్రభుత్వం ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తుంది.రూ.225 కోట్లు చీరల ఉత్పత్తికి, మిగతా రూ.125 కోట్లు ప్రాసెసింగ్,ఉద్యోగుల జీతభ త్యాలు ఉంటాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాల ఆర్డర్లు సేకరణ పూర్తయ్యాక చెల్లింపుల ప్రక్రియ ఉంటుంది. బతుకమ్మ చీరల ఉత్పత్తిలోని కార్మికులకు 2019 వరకు పది శాతం నూలు రాయితీ చెల్లింపులు జరిగాయి. ప్రస్తుతం 2020లో పనిచేసిన కార్మికుల వివరాలను సేకరిస్తున్నారు.

# గడువు వారం.. లక్ష్యం సుదూరం




పెద్దపల్లి:రెండు రోజుల్లో పౌర సరఫరాల శాఖ బియ్యం తీసుకుంటుంది. గడువు కూడా మరికొన్ని రోజులు పొడిగిస్తామని మంత్రిగారే స్వయంగా నాకు చెప్పారు. –సీఎంఆర్ కోటాపై ఈ నెల 20న పెద్దపల్లిలో అదనపు పాలనాధికారి నిర్వహించిన సమీక్షలో మిల్లర్ల సంఘం నాయకుడి వ్యాఖ్యలు. ఈ మాటలతో అవాక్కవడం అధికారుల వంతైంది. 2021–22 వానాకాలం లెవీ కోటా పూర్తి చేయించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించగా తాజాగా లక్ష్యం పూర్తి చేయించేందుకు ఈ నెల 28 వరకు తుది గడువుగా పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అధికారులు మిల్లర్లతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 70 శాతం లెవీ కోటా పూర్తయింది. మరో నెల రోజుల్లో 2022–23 యాసంగి ధాన్యం కూడా విపణులకు రాబోతోంది. అయితే అంతకుముందు సంవత్సరానికి సంబంధించిన వానాకాలం కోటా పూర్తి కాలేదు. గతంలోనూ సకాలంలో కోటా పూర్తి చేయలేని పరిస్థితుల్లో 2022–23 వానాకాలం సీజన్‌లో ఇతర జిల్లాల ధాన్యాన్ని జిల్లాలోని మిల్లర్లకు కేటాయించలేదు. 2019 వానాకాలంలో సీఎంఆర్ కోటా పూర్తి చేయని మిల్లులపై రాష్ట్రవ్యాప్తంగా నిషేధం విధించారు. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా బకాయి పడిన బియ్యం కోటాలో పెద్దపల్లి జిల్లా మిల్లర్లదే 29 శాతం వాటా ఉంది. దీంతో 33 మిల్లులపై నిషేధం విధించారు. అనంతరం మాయమైన ధాన్యానికి సంబంధించి డబ్బులు చెల్లించడంతో మెజారిటీ మిల్లులు నిషేధం నుంచి బయటపడ్డాయి. తాజాగా జిల్లాలోని 199 మిల్లుల్లో 100 వరకు బియ్యం బకాయి పడ్డాయి. ఇందులో 10 ఏసీకేల(ఒక ఏసీకేకు 29 టన్నులు) కంటే ఎక్కువ బకాయి పడినవి 65, 20 ఏసీకేల కంటే ఎక్కువ బకాయి పడినవి 15 వరకున్నాయి. 4 టన్నుల సామర్థ్యం కలిగిన మిల్లులను రెండు రోజుల పాటు నిరంతరాయంగా నడిపితే 3 ఏసీకేల బియ్యం తయారవుతుంది. కరెంటు కోతలు, కర్నెల్స్ కొరత, ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడితే మరింత ఆలస్యమవుతుంది. నిర్దేశిత గడువైన ఈ నెలాఖరులోగా లక్ష్యం పూర్తి చేయడం కష్టంగానే కనిపిస్తోంది. మరోవైపు కోటా పూర్తి చేయడంపై మిల్లర్లలో ద్వంద్వ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వైద్య సేవల్లో నాణ్యతకు పెద్దపీట





గోదావరిఖని: వైద్య సేవల్లో నాణ్యతాప్రమాణాలను పెంపొందించాలనే లక్ష్యంతో 'ఎన్‌క్వాస్'(నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని గర్రెపల్లి, రాఘవాపూర్, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎన్‌క్వాస్ బృందం ఇటీవల పరిశీలించింది. తాజాగా లక్ష్మీపురంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మార్చి 10, 11న పరిశీలించనుంది. గర్రెపల్లి, కమాన్‌పూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు ఇప్పటికే 'ఎన్‌క్వాస్'కు ఎంపిక కాగా గత మూడేళ్లుగా ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతున్నాయి. మూడేళ్ల గడువు ముగిసిన నేపథ్యంలో గర్రెపల్లి ఆరోగ్య కేంద్రాన్ని డిసెంబర్ 23, 24వ తేదీల్లో కమాన్‌పూర్ ఆరోగ్య కేంద్రాన్ని ఈ నెల 16, 17 తేదీల్లో బృందం మరో సారి పరిశీలించింది. కోవిడ్ ఉద్ధృతి కారణంగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమే ప్రోత్సాహకం అందించారు. వైద్యరంగంలో నాణ్యతా ప్రమాణాలు పెంపొందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో చేపట్టిన 'ఎన్‌క్వాస్ ' కార్యక్రమంలో ఆరు విభాగాల్లో పరిశీలిస్తారు. ఆయా ఆరోగ్య కేంద్రాల్లో ఓపీడీ(ఔట్ పేషెంట్స్), ఐపీడీ(ఇన్‌పేషెంట్స్), లాబొరేటరీ, ప్రసూతి గది, జాతీయ ఆరోగ్య పథకాల అమలు, సాధారణ నిర్వహణ తదితర అంశాల్లో ఒక్కో దానిలో మార్కులు కేటాయిస్తారు. గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమేఈ ఆరు విభాగాల్లో 60 శాతానికి పైగా మార్కులు రావడంతో పాటు మొత్తం మీద 70 శాతం మార్కులు వస్తేనే సంబంధిత ఆరోగ్య కేంద్రాన్ని ధ్రువీకరణకు ఎంపిక చేసి ఆర్థిక ప్రయోజనాలను అందిస్తారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు నిర్వహణ తీరును మెరుగు పరచాలనే లక్ష్యంతో కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ కార్యక్రమాన్ని 2015 మే 15న ప్రారంభించారు.గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమే ఇక అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యతాప్రమాణాలను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ధ్రువీకరణ పొందిన ఆరోగ్య కేంద్రానికి ఏడాదికి రూ.3 లక్షల చొప్పున వరుసగా మూడేళ్లు, షరతులతో ధ్రువీకరణ పొందిన ఆరోగ్య కేంద్రానికి రూ.2 లక్షలు ఒకే సంవత్సరం ఆర్థిక ప్రయోజనాన్ని చెల్లిస్తారు. ఇందులో 25 శాతం ఆయా ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి ఇన్సెంటివ్‌గా చెల్లిస్తూ 75 శాతం నిధులను ఆయా కేంద్రాల్లో వైద్య సేవలు, నిర్వహణను మెరుగు పరిచేందుకు వినియోగించాల్సి ఉంటుంది.

# పశ్చిమాన నీటి కష్టాలు, కదలని ప్రాజెక్టులు




ఒంగోలు: జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం ఎట్టకేలకు జరగనుంది. గత సమావేశం జరిగి దాదాపు పదకొండు న్నర నెలలు గడ´వగా ఇప్పటికి కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులకు ఆ సమావేశం గుర్తుకొచ్చింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యవేక్షణలో ప్రతిరెండు మాసాలకు ఒకసారి డీఆర్సీ జరగాలి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో నలుగురు ఇన్‌చార్జి మంత్రులను నియమించగా అందులో తొలి ఇద్దరు ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే మారారు. మూడో మంత్రి పి.విశ్వరూప్ రెండున్నరేళ్లలో ఐదుసార్లు నిర్వహించారు. ఇక ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ఏడాది క్రితం నియమి తులు కాగా గతేడాది మే 6న ఇక్కడ డీఆర్సీ సమావేశం నిర్వహిం చారు. ఇప్పటికి కనీసం ఐదుసార్లు జరపాల్సి ఉండగా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ సమావేశం నిర్వహణలో ఉదాసీనత, జిల్లాలో పాలనా వ్యవహారాలు, పథకాల అమలు, అస్తవ్యస్తంపై ఈనెల 9న 'డీఆర్సీ నిర్వీర్యం' శీర్షికన ఆం?ధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధ్యులందరిలోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో డీఆర్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకాశం భవన్‌లో ఉదయం పదిగంటలకు ఇన్‌చార్జి మంత్రి నాగార్జున అధ్యక్షతన జరిగే సమావేశానికి కీలక అంశాలపై అధికారులు అజెండా సిద్ధం చేశారు. తాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు, హౌసింగ్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అంశాలు అందులో ఉన్నాయి. జిల్లా శాశ్వత అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అధికారం లోకి వచ్చిన ఏడాదిలో నీరిస్తామన్న వెలిగొండ ప్రాజెక్టు ఎండమావిని తలపిస్తోంది. ఈ ఏడాది అక్టోబరుకు మరో ముహూర్తాన్ని ఇటీవల సీఎం జగన్ ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,600 కోట్లు అవసరం కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయించారు.



## గాలి ద్వారా వ్యాప్తి.. వెంటిలేషనే శరణ్యం

ఇంటర్నెట్‌డెస్క్: కరోనా వైరస్ గాలి ద్వారా కూడా వ్యాపిస్తుందని గత ఏడాది కాలంగా నిపుణులు, శాస్త్రవేత్తలు చేస్తున్న వాదనలను ఇప్పుడు వైద్యాధికారులు కూడా అంగీకరిస్తున్నారు. గాలి ద్వారా కొవిడ్ వ్యాప్తి జరగొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఇటీవల తెలిపాయి. మరి అలాగైతే గాల్లో వైరస్‌ను నియంత్రించడం ఎలా..? వ్యాప్తి తీవ్రతను తగ్గించేదెలా? అంటే వెంటిలేషన్ ఒకటే మార్గమని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. 1800 సంవత్సరంలో దుర్గంధమైన పైపుల వల్ల కలరా వ్యాపించిందని గుర్తించినప్పుడు ప్రజా నీటి సరఫరాను ఎలాగైతే సరిచేశారో.. ఇప్పుడు కూడా వెంటిలేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని శాస్త్రవేత్తలు కోరుతున్నారు. ఇంటిలోపల గాలి స్వచ్ఛంగా ఉండటం వల్ల కేవలం కరోనా మాత్రమే కాకుండా.. ఫ్లూ, ఇతర శ్వాససంబంధ ఇన్ఫెక్షన్లను కూడా తగ్గించొచ్చని చెబుతున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ లిదియా మోరావ్‌స్కా సారథ్యంలో 14 దేశాలకు చెందిన 39 మంది శాస్త్రవేత్తలు కరోనాపై సుదీర్ఘ అధ్యయనం చేసి తమ పరిశోధనలను వెల్లడించారు. ఇండోర్ వెంటిలేషన్ వ్యవస్థను మెరుగుపర్చడం వల్ల అంటువ్యాధుల వ్యాప్తిని నివారించొచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ నూతన మార్గదర్శకాలు, భవనాలకు వెంటిలేషన్ ప్రమాణాలను రూపొందించాలని కోరుతున్నారు.

ఏరోసోల్స్‌తో ప్రమాదమే..: దగ్గడం, తుమ్మడం, శ్వాసతీసుకోవడం, మాట్లాడటం, పాటలు పాడటం వంటివి చేసినప్పుడు కరోనా సోకిన వ్యక్తి ముక్కు, గొంతు నుంచి వైరస్ కణాలు బయటకు విడుదలవుతాయి. అందులోని పెద్ద పెద్ద కణాలు వేగంగా కిందకు పడి భూఉపరితలంపై చేరుకుంటాయి. కానీ కంటికి కన్పించని చిన్న చిన్న ఏరోసోల్స్ కణాలు మాత్రం గాల్లో ఉండిపోతాయి. ఇవి తేమ, ఉష్ణోగ్రత, గాలి వేగాన్ని బట్టి ప్రయాణిస్తుంటాయి. ఇవి గాల్లో ఎక్కువ గంటల ఉండిపోవడంతో పాటు గదుల్లో తొందరగా వ్యాపిస్తుంటాయి. ఇవే ప్రమాదకరంగా మారుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భవనాల్లో వెంటిలేషన్ పెంచడం ద్వారా ఈ ప్రమాదాన్ని నివారించొచ్చని అంటున్నారు. కరోనా వ్యాప్తి, దాన్ని అరికట్టడంపై డబ్ల్యూహెచ్‌వో ఇప్పటివరకు రెండుసార్లు మార్గదర్శకాలు సవరించింది. వ్యక్తుల మధ్య మూడు అడుగుల భౌతికదూరం పాటిస్తే వైరస్ వ్యాప్తిని కట్టడి చేయొచ్చని తెలిపింది. అయితే ఏరోసోల్స్ కణాలు ఉన్నప్పుడు భౌతికదూరం కూడా పనిచేయట్లేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వెంటిలేషన్ తక్కువగా ఉన్న గదులు, ఎప్పుడూ మూసి ఉండే గదుల్లో ఏరోసోల్స్ ఎక్కువ కాలం గాల్లో ఉంటున్నాయని, అందువల్ల ఇండోర్‌లో పనిచేసే వారిలో ఎక్కువ మంది వైరస్ బారిన పడుతున్నారని తెలిపారు.

## దోస్త్ లు...ఏమైపోయారో

తిరుపతి, : టైం చూసి తప్పించుకుంటారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఎందుకంటే అధికారంలో ఉన్నారు కాబట్టి.. ప్రజల్ని కాపాడుకోవాలి. ఆ విషయంలో జగన్ ఎంత వరకు చేస్తున్నారు అన్నది అందరికీ తెలిసిందే. ఆయన చేతనైన కాడికి చేస్తున్నారు. వీలు కాని విషయాల్లో ప్రతి పక్షం, ప్రజల నుంచి నానా మాటలూ పడుతున్నారు. అందులో ఎలాంటి మొహమాటమూ లేదు. కానీ.. ఏపీ బీజేపీ లీడర్లు ఏం చేస్తున్నారు అన్నది ఇప్పుడు ఇంట్రస్టింగ్ గా మారింది. వైసీపీ నే కాదు. ఇప్పుడు బీజేపీ బాధ్యత కూడా ఉంటుంది కదా. ఓట్ల కోసమే ప్రజల్లోకి వెళ్తారా బీజేపీ లీడర్లు. ప్రజల్ని పట్టించుకోరా. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ లీడర్లు ఏం చేస్తున్నారు. ఏపీ కోసం ఏమైనా చేస్తున్నారా లేదా. తెలంగాణ లాగే మేం కూడా పవర్ చూపిస్తాం అన్నారు కదా బీజేపీ లీడర్లు.. ఇప్పుడేమైంది. అంతేనా. తెలంగాణ నుంచి వచ్చి మరీ.. ఏపీ జనాల్ని ఓట్లు అడిగారు కదా. బైబిల్ కావాలా.. భగవద్గీత కావాలా అంటూ డైలాగులు దంచిన లీడర్లు కూడా ఉన్నారు కదా. వాళ్లంతా ఏమై పోయారు. ప్రజల కోసం అది చేస్తాం ఇది చేస్తాం అన్నారు కదా. ఇప్పుడేం చేస్తున్నారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇక పవనాల్ సార్ ఉన్నారు కదా. బీజేపీ అనగానే.. తుర్రున జనంలోకి వస్తారు కదా. మరి ఇప్పుడు నిలదీయాలి కదా. మరి మేం మీకోసం జనంలోకి వచ్చాం.. జనాన్ని ఓట్లడిగాం.. ఇప్పుడు ఆ జనం కోసం మీరు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించాలి కదా. అసలు ప్రశించడానికే పుట్టింది కదా జనసేన. మరి జనం కోసం ఏం చేస్తుంది. పైగా బీజేపీ అంటే ప్రభుత్వంలో ఉంది. జనసేన కాదు కదా. దోస్తు పార్టీ అయిన బీజేపీని నిలదీయాలి. అలాగే ప్రభుత్వంలో ఉన్న వైసీపీని కూడా ప్రశ్నించాలి కదా. ప్రశ్నించడానికే మొదలెట్టిన పవన్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తుంది. అధికారంలో ఉన్న బీజేపీ లీడర్లు ఎక్కడ నిద్రపోతున్నారు అంటూ.. పొలిటికల్ గా డిస్కషన్ నడుస్తోంది. అసలు ఈ రెండు పార్టీల గురించి డిస్కషన్ నడుస్తుంది అంటే.. కూడా కాస్త విడ్డూరంగానే ఉంటుంది కదా. కానీ.. జనం మర్చిపోరు కదా. యాడపొయ్యిర్రు సామే అంటూ.. తిట్టుకోవడానికి అయినా.. గుర్తు చేసుకుంటారు కదా.

## వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



రాజంపేట: మండల పరిధిలోని మదన భోపాలపు రంలో ఉన్న శ్రీసాయి గంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను, కొత్త బోయినపల్లిలోని శ్రీగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రామకృష్ణ, వ్యవసాయ అధికారి ఈ.బాలగంగాధర్ రెడ్డి,ఫుడ్ సేఫ్టీ అధికారి శంషుద్దీన్‌లు సంబంధించిన అనుమతులు, వినియోగి స్తున్న పరికరాలను తనిఖీ చేశారు. ఉత్పత్తిని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటర్ ప్లాంట్ లో త యారైన నీటి నమూనాను సేకరించి పరీక్షలకు పంపించారు.

# 'ఆటోమెటిక్'తో అనర్థాలెన్నో..

దస్తురాబాద్, : వ్యవసాయ మోటర్ల వద్ద ఆటో మెటిక్ స్టార్టర్లను వాడడం వల్ల తీవ్ర అనర్థాలు ఎదురయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన విద్యుత్ నష్టంతో పాటు సాగునీరు వృథాగా పోతుంది. దీనివల్ల భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి. ఆటోమెటిక్ స్టార్టర్లు అమర్చుకోవడం వల్ల భూగర్భ జలాలు అడుగు భాగంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వ్యవసాయ మోటర్ల వద్ద కొంతమంది రైతులు పని సులువవుతుందని ఆటోమెటిక్ ఝుస్టార్టర్లను అమర్చుకుంటున్నారు. ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నా రైతులు వారి పనులపై బిజీగా ఉంటుండడంతో వ్యవసాయ పంపుసెట్ల వద్ద ఆటో స్టార్టర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. మార్కెట్‌లో ఇవి తక్కువ ధరకు లభిస్తుండడంతో రైతులు వీటివైపే మొగ్గుచూపుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లను పెట్టడంతో కలిగే నష్టాలను రైతులకు అధికారులు వివరిస్తున్నా కొంత మంది పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్, నీటి వృథాను అరికట్టాలని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లాస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కిందిస్థాయి అధికారులు రంగంలోకి దిగారు. వీరు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు పెట్టుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని మొదటగా సంబంధిత రైతులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. వారు ఇచ్చిన గడువులోగా ఆటో స్టార్టర్లను తీసేయకుంటే అధికారులు నేరుగా వ్యవసాయ మోటర్ల వద్ద తనిఖీలు చేపడుతున్నారు. రైతులు ఆటో స్టార్టర్లు అమర్చుకున్న చోట తొలగిస్తున్నారు. ఎక్కువగా గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని రైతులు ఈ ఆటో మెటిక్ స్టార్టర్లను వాడుతున్నారని తమ పరిశీలనలో తెలిసిందని అధికారులు పేర్కొంటున్నారు. మండలంలో 2,209 వ్యవసాయ కనెక్షన్లున్నాయి. వీటిలో ఇప్పటి వరకు మండలంలోని వ్యవసాయ క్షేత్రాల్లో తనిఖీలు చేపట్టి దాదాపు 260 ఆటో మెటిక్ స్టార్టర్లను తొలగించినట్లు తెలిపారు.



వ్యవసాయ పంపు సెట్ల వద్ద ఆటో మెటిక్ స్టార్టర్లను ఉపయోగించడం వల్ల అధిక నష్టం వాటిల్లుతుంది. వీటిని అమర్చుకోవడం ద్వారా ప్రభుత్వం అధిక ధరకు కొనుగోలు చేసిన విద్యుత్, భూగర్భ జలాలు సైతం వృథా అవుతాయి. ఆటోమెటిక్ స్టార్టర్లు నిరంతరం నడవడం వల్ల పక్క వ్యవసాయ బావులు, బోర్లు, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సాగవుతున్న పంటలకు నీటి కొరత ఏర్పడుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆటో మెటిక్ స్టార్టర్లను తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నేరుగా అధికారులు వ్యవసాయ మోటర్ల వద్ద తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటికే మండలంలో దాదాపు 260 ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించారు. మిగిలిన వాటిని సైతం త్వరలోనే తొలగించేలా చర్యలు తీసుకోనున్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను అమర్చుకోవద్దు. ఆ స్టార్టర్లతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. విద్యుత్ వృథా అవుతుంది. భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతాయి. అధికారులకు రైతులు సహకరించాలి. వ్యవసాయ పంపు సెంట్ల వద్ద ఏర్పాటు చేసుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు తొలగించాలి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి మోటర్ల వద్ద తనిఖీ చేపడుతున్నాం. రైతులు అమర్చుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్నాం.

# ఏండ్లనాటి సమస్యలకు పరిష్కారం




ఎదులాపురం, : తెలంగాణ ఏర్పాటు తర్వాత అనతికాలంలోనే ఏండ్లనాటి సమస్యలకు పరిష్కారం చూపగలిగామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులుపడ్డ పట్టణ ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని షాద్‌నగర్‌లో రూ.15లక్షలు, పిట్టలవాడలో రూ.15లక్షలతో రహదారి, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేయకుండా అభివృద్ధిపై సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీసీఐపై స్పందించకుండా కాలయపన చేస్తున్నదని విమర్శించారు. కేంద్రం పరిధిలోని సమస్యలపై చర్చించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. 'మన బస్తీ–మన బడి' కింద ఖుర్షిద్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తవగా, తరగతి గదులను కలెక్టర్ రాహుల్‌రాజ్ ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుత పాఠశాలలకు వ్యత్యాసం పరిశీలించి తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రు లు ముందుకు రావాలని సూచించారు. ప్రభు త్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ని యోజకవర్గంలోని 77 ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 19.90 కోట్లతో అభివృద్ధి పనులు చే పట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేపట్టి ఉజ్వల భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ సలీం, డీఈవో ప్రణీత, మున్సిపల్ కమిషనర్ శైలజ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ జలవిద్యుత్ కేంద్రంలో

# నిరంతరంగా విద్యుత్ ఉత్పత్తి

మెండోరా : శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో మరో 18 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే రికార్డు బ్రేక్ కానున్నది. ఎస్సారెస్పీ జలవిద్యుత్ ఉత్పత్తి చరిత్రలో 1990–91 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 146.4 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆ రికార్డు బ్రేక్ చేసే అవకాశం ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 128.2367 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువన కాకతీయ కాలువతో యాసంగి పంటలకు నీటి విడుదల కొనసాగుతున్నది. దీంతో జల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం 1987లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 146.4 మిలియన్ యూ నిట్ల ఉత్పత్తి రికార్డుగా నమోదైంది. కానీ ఆ సమయంలో జిల్లా కేంద్రంలో 3 టర్బాయిన్లు మాత్రమే అందుబాటులో ఉండేవి. 2010 నుంచి 4వ టర్బాయిన్ అందుబాటులోకి వచ్చింది. ఒక్కో టర్బాయిన్ నుంచి 9 మెగావాట్ల చొప్పున నాలుగు టర్బాయిన్లతో 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో 30 రోజులు గడువు ఉంది. రికార్డు బ్రేక్ కావడానికి మరో 18 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరం. ప్రస్తుతం 130 మిలియన్ యూనిట్లకు చేరుతుండడంతో ఎస్సారెస్పీ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అధికారులు,



సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ కాలువ ద్వారా యాసంగి సీజన్‌కు నీటి విడుదల కొనసాగుతుండడంతో, నిరంతరంగా విద్యుత్ ఉత్పతి అవుతున్నది. మరో 18 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగితే రికార్డు బ్రేక్ అయినట్లేనని ఎస్సారెస్పీ అధికారులు అంటున్నారు. అదేవిధంగా 1989–90 సంవత్సరంలో 125.45 మిలియన్ యూనిట్లు, 1988–89లో 137 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతుండడంతో జెన్‌కోలో నిరంతరంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 128 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశాం.

## 'కంటివెలుగు'ను

# సద్వినియోగం చేసుకోవాలి



కందనూలు: కంటి వెలుగు శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. జిల్లా కేంద్రం లోని నాగర్‌కర్నూల్ సబ్ జైల్లో కంటి వెలుగు శి బిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల్లో అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ కంటి వెలుగు శి బిరంలో సబ్ జైల్లోని 17మంది ఖైదీలతో పాటు, ముగ్గురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది అందరం పరీక్షించుకొని కంటి అద్దాలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా జడ్జి కారాగారంలో సందర్శించి ఖైదీల కోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ఆహార పదార్థాలను పరిశీలిం చారు. ఖైదీలకు కావాల్సిన అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని జైలు అధికారుల కు సూచించారు. ఖైదీలు తమకు కావాల్సిన న్యా యాన్ని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను సంప్ర దించి పొందవచ్చని సూచించారు. కార్యక్రమం లో జిల్లా ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి సబి త, ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి స్వరూప, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్, జైలర్ బి.నాగరాజు, లీగల్ ఎయిడ్ డిఫె న్స్ కౌన్సిల్ ప్రధాన న్యాయవాది మధుసూదన్ రావు, జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, న్యాయవాదులు రాంబాబు, సురేష్, ఆప్తాలమిక్ హేమలత, హెల్త్ సూపర్‌వైజర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమిలో మట్టి దందా



సంగారెడ్డి :ఎలాంటి అనుమతులు లేకున్నా.. అసైన్డ్ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. రాత్రి, పగలనే తేడా లేకుండా ట్రాక్టర్లతో ప్రైవేటు వెంచర్లకు తీసుకెళుతున్నా.. పట్టించుకునే వారే కరవయ్యారు. ఆయా ట్రాక్టర్లు మండల కా ర్యాలయాల పక్క నుంచే వెళుతున్నా.. ఎలాంటి చర్యలు లేవు. కొండాపూర్‌లో అసైన్డ్ భూమిలో మట్టి దందా తీరుపై కథనం. మండల కేంద్రమైన కొండాపూర్ సర్వే నంబరు 555లో 120 ఎకరాల విస్తీర్ణంలో అసైన్డ్ భూమి ఉంది. ఇక్కడ కొంత మంది పంటలు సాగు చేస్తున్నారు. జూనియర్ కళాశాల, మార్కెట్ గోదాంతో పాటు ప్రభుత్వ భవనాలు కట్టారు. మిగిలిన భూమిలో ఎర్రటి మొరం(మట్టి)పై వ్యాపారుల కన్ను పడింది. ఇదే మండలంలోని తొగర్‌పల్లిలో నూతన వెంచర్ల కోసం ఇక్కడి మొరాన్ని నిత్యం తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ మొరానికి రూ.600 నుంచి 700 వరకు ధరతో విక్రయిస్తున్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయంలోపం వల్ల ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని సంగారెడ్డి ఆర్డీవో నగేశ్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఫ్యాన్ రెక్కలు లేవు

హైదరాబాద్,: నిన్న మొన్నటి వరకూ తెలంగాణలో వైసీపీని తిరిగి పునరుద్ధరిస్తారన్న నమ్మకం ఉండేది. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలతో ఇక తెలంగాణలో వైసీపీ దుకాణాన్ని పూర్తిగా బంద్ చేసినట్లే. ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఇక తెలంగాణలో ఫ్యాన్ గుర్తుకు చోటు లేనట్లే. దీనికి తోడు ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ చెల్లెలు వైఎస్ షర్మిల కొత్త పార్టీని పెడుతుండటంతో ఇక వైసీపీకి ఇక్కడ నూకలు చెల్లినట్లే.2014 ఎన్నికల తర్వాత వైఎస్ జగన్ తెలంగాణలో పార్టీని పెద్దగా పట్టించుకోలేదనే చెప్పాలి. అప్పుడు గెలిచిన ఎంపీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూడా టీఆర్ఎస్ లోకి జగన్ అనుమతితోనే వెళ్లారన్న టాక్ పార్టీలో ఉంది. తెలంగాణ పార్టీ కోసం నిధులు ఖర్చు పెట్టడం వృథా అన్నది జగన్ తొలి నుంచి భావిస్తున్నారు. అందుకే తెలంగాణను వదిలేసి పూర్తిగా ఏపీపైనే దృష్టి పెట్టడంతో జగన్ అధికారంలోకి వచ్చారు.ఏపీలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీని పూర్తిగా మూసేయాలని జగన్ నిర్ణయించారు. రెండు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలున్నందున అక్కడ పార్టీ ఉండటం మంచిది కాదని జగన్ భావించారు.

తెలంగాణకు చెందిన కొందరు నేతలకు కొన్ని పదవులు ఇచ్చి సంతృప్తి పర్చారు. వారితో ఇక అక్కడ పార్టీ కార్యక్రమాలు కొనసాగవని చెప్పేశారు. తెలంగాణలో జరిగిన ఏ ఎన్నికల్లో పోట ?చేసేందుకు జగన్ అనుమతి ఇవ్వలేదు.ఇప్పుడు వైఎస్ షర్మిల కొత్త పార్టీ పెట్టబోతున్నారు. ఈ పార్టీ ఎంత కాదన్నా జగన్ కొంత వెన్నుదన్నుగా నిలవాల్సి ఉంటుంది. బయటకు షర్మిల పార్టీతో తనకు సంబంధం లేదని జగన్ బయటకు చెబుతున్నా, జగన్ ఆశీస్సులతోనే కొందరు నేతలు షర్మిల పార్టీలో చేరుతున్నారు. తెలంగా ణలో వైసీపీ దుకాణాన్ని పూర్తిగా మూసివేసినట్లే. ఇక ఫ్యాన్ గుర్తు కూడా ఇక్కడ కన్పించదని ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తుండటం విశేషం. మొత్తం మీద జగన్ తీసుకున్న నిర్ణయం సరైందేనని అంటున్నారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు



జగిత్యాల, : ఇంటింటికి ఇంకుడు గుంతలు తవ్వుకుందామని, తద్వారా భూగర్భ జలాలు పెంచుకుందామని జడ్పీ చైర్‌పర్సన్ దావ వ సంత సురేశ్ అన్నారు.పట్టణంలోని ఐఎంఏ హాలులో జిల్లాలోని అన్ని మండలాల అధికా రులు, మహిళా సంఘాల సభ్యులతో ఇంకుడు గుంతల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడారు. ఇంకుడు గుం తల నిర్మాణంలో నాణ్యత పరిమాణాలు పాటించాల న్నారు. ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ గ్రామంలో ఇం కుడు గుంతల నిర్మాణం ఉద్యమ స్ఫూర్తితో జరగాలన్నా రు. వచ్చే సంవత్సరం మార్చి మాసాంతంలోపు అన్ని మండలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అ ధికారులు సమన్వయంతో పనిచేసి వంద శాతం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉన్న చో ట సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాల న్నారు.

## అనుమానితులపై నిఘా ఉంచాలి

గట్టు అనుమానితులతో పాటు పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, సైబర్ నేరాలు, అన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన గట్టు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం కరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది పని తీరును సుకున్నారు. జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్‌బుక్, డ్యూటీరోస్టర్, విలేజ్‌రోస్టర్ వంటి పలు కార్డులను క్షుణంగా పరిశీలించారు. కేసుల వివరాలను ఎస్ఐ వన్‌కుమార్ ఎస్పీకి రించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో 5–ఎస్‌ను ఎవరి పరి?ధిలో వారు సక్రమంగా అమలు అయ్యేట్లు చూసు కోవాలన్నారు. బ్బందికి ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని చించారు. 100కు కాల్ రాగానే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను రిష్కరించాలని అదేశించారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాల పూర్తి మాచారాన్ని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.

# ఇష్టారాజ్యంగా అనుమతి లేని వెంచర్లు



సిరిసిల్ల: అనధికార లేఅవుట్లు అధికారులు, నాయకులకు బంగారు బాతుల్లా మారాయి. నాయకులకైతే వెంచర్‌లో వాటా, అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. ఇలా చేస్తే నిబంధనలు పట్టవు. చక్కగా విక్రయాలు చేసుకోవచ్చు. పలుకుబడి ఉంటే పురపాలికలకు, పంచాయతీలకు కేటాయించిన పదిశాతం లేఅవుట్ స్థలాలు సైతం రిజిస్ట్రేషన్ జరిగిపోతాయి. ఒకప్పుడు జిల్లా కేంద్రం, పురపాలికలకే పరిమితమైన రియల్ వ్యాపారం ఇప్పుడు మండలాలు, గ్రామాలకు పాకింది. అనుమతి లేని దందాలో రియల్టర్ల మాయలో పడ్డ కొనుగోలుదారులపై పన్నుల భారం పడుతోంది. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల పురపాలికలతోపాటు వేములవాడ గ్రామీణం, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, కోనరావుపేట, చందుర్తి మండలాల్లో వెంచర్లు విస్తరిస్తున్నాయి. ఎకరాకు రూ.50 లక్షల నుంచి రూ.కోటిలోపు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి దానిపై ఐదారు రెట్లు ఆర్జిస్తున్నారు. అనుమతుల్లేని ప్లాట్లు కొనుగోలు చేస్తున్నవారు తర్వాత మోసపోతున్నారు. ఇంటి నిర్మాణ సమయంలో అనుమతుల్లేక పన్నుల రూపంలో రూ.లక్షల్లో జరిమానా కట్టాల్సి వస్తుంది. వేములవాడ పురపాలికలో 22 అక్రమ లేఅవుట్లను గుర్తించి హద్దురాళ్లను తొలగించారు. వీటిలో రిజిస్ట్రేషన్లు చేయవద్దని టౌన్ ప్లానింగ్ అధికారులు సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ కూడా రాశారు. దీనిపై పట్టణంలోని రియల్ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఏకమై రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో ఆయన కొన్ని రోజులు సెలవుపై వెళ్లారు. వారం పది రోజులు స్తబ్దతగా ఉన్నా.. తర్వాత నుంచి యథావిధిగా కొనసాగుతున్నాయి. సిరిసిల్ల పురపాలికలోని విలీన గ్రామాలు, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె, లక్ష్మిపూర్, ఇందిరానగర్, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, పదిర గ్రామాలు, కోనరావుపేట మండలం కేంద్రంతోపాటు కొలనూరు, సుద్దాల, నిమ్మపల్లిలో ఇటీవల పొలాలను దున్నేసి చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. మండలాల్లో అక్రమ లేఅవుట్లను నియంత్రించాల్సిన ఎంపీవోలు, కార్యదర్శులు వీటిని పట్టించుకోవడం లేదు. ఆయా వెంచర్లలో అధికార పార్టీ నాయకులే భాగస్వాములుగా ఉండటమే ఇందుకు కారణం. వెంచర్లకు అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేస్తే నాయకుల నుంచి ఫోన్లు చేయిస్తూ ఒత్తిడి చేస్తున్నారంటూ అధికారులు తప్పించుకుంటున్నారు. జిల్లాలో అనధికార లేఅవుట్ల నుంచి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ఆక్రమించి ప్లాట్లుగా మార్చారు. నాయకుల అండ ఉంటుందన్న ఉద్దేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నేతలు అడిగినంత సొమ్మును సర్దుబాటు చేస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు పురపాలికల్లోని లేఅవుట్ ఖాళీ స్థలాలను సైతం విక్రయించేస్తున్నారు. వేములవాడ పురపాలిక పరిధిలోని నాంపల్లి వద్ద పురపాలిక ఖాళీ స్థలం విక్రయించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పురపాలక సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించి దానిపై స్టే తీసుకొచ్చింది. వేములవాడ పంచాయతీగా ఉన్నపుడు 35 లేఅవుట్ స్థలాల్లో 9.12 ఎకరాలు ఉంది. పురపాలికకు మారిన తరవాత కొన్ని చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. మిగతా స్థలాల్లో పాఠశాలలు, సామాజిక భవనాలు, పురపాలిక అవసరాలకు కేటాయించారు. ప్రస్తుతం ఈ స్థలాలకు పురపాలక సంఘం హద్దురాళ్లు ఏర్పాటు చేసింది.

### పెరిగిన శునకాల బెడద

# నియంత్రణ చర్యలు శూన్యం



వీర్నపల్లి: ఒకప్పుడు కొత్తవారు కనిపిస్తే అరిచే ఊర కుక్కలు నేడు స్థానికులనే హడలెత్తిస్తున్నాయి. రాత్రుల్లో దొంగలను పసిగడతాయనుకుంటే స్థానికంగా ఉండే జనాలు, చిన్నారులు, వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కుక్కల నియంత్రణకు చేపట్టిన చర్యలు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు. పట్టణాల మాట అటుంచితే చిన్న చిన్న పల్లెల్లో సైతం వాటి సంఖ్య పెరిగి జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల హైదరాబాదులో ఓ చిన్నారిపై శునకాల గుంపు దాడి చేయడంతో మృతి చెందిన విషయం విదితమే. జిల్లాలోనూ చిన్నారులపై దాడి చేసిన సంఘటనలున్నాయి. పిల్లలను ఒంటరిగా పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎటునుంచి వచ్చి దాడి చేస్తాయోనన్న భయాందోళనకు గురవుతున్నారు. రహదారిలో వెళ్లే వాహనదారులను సైతం వెంబడిస్తున్నాయి. వాటి భయానికి వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. జిల్లాలో 2019తో పోలిస్తే 2022లో కుక్క కాటుకు గురైన బాధితుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తుంది. ముస్తాబాద్ మండల కేంద్రం శివారులో ఇంట్లో రొట్టెముక్క తింటున్న బాలుడిపై వీధి శునకం దాడి చేసి గాయపర్చింది. ఏడాదిన్నర క్రితం బంజేరుకు చెందిన దినసరి కూలీ కుక్క కాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. పక్షం రోజుల క్రితం రంగంపేటకు చెందిన ఓ రైతు పంట పొలం వద్దకు వెళుతుండగా వీధి శునకం పిక్కలు తీసింది. ఏడాది క్రితం వీర్నపల్లి మండల కేంద్రంలో పిచ్చికుక్క నలుగురిని గాయపర్చింది. రంగంపేటలో మూడు నెలల క్రితం రాత్రి పూట పిచ్చి కుక్క 50 పాడి గేదెలపై దాడి చేసింది. ఇలాంటి ఘటనలు జిల్లాలో చాలానే ఉన్నాయి. ఇటీవల ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లో గొర్రెల మందపై పడి 10కి పైగా జీవాలను పొట్టనబెట్టుకున్నాయి. చిన్నారులను తల్లిదండ్రులు స్వయంగా పాఠశాలలో దింపి రావాలి. సాయంత్రం బడి ముగింపు సమయానికి కచ్చితంగా తీసుకువచ్చేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. ఆడుకునేందుకు వెళ్లే పిల్లలపై కుటుంబ సభ్యుల పర్యవేక్షణ ఉండాలి. శునకాల కాటుకు గురైతే వచ్చే సమస్యలపై పిల్లలకు చెబుతుండాలి. శునకాల గుంపు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకపోవడం మంచిది. కుక్క కాటుకు గురైతే నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలి. మూఢనమ్మకాలను పాటిస్తే ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశాలు లేకపోలేదు. వెంబడించే శునకాల నుంచి కర్రలు, రాళ్లను వినియోగిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయాలి. కుక్కలు ఉండే ప్రదేశాల్లో వాహనాలను పెద్ద శబ్దంతో వేగంగా నడపకూడదు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుతూ, ఆహార పదార్థాలు, మాంసం రోడ్ల వెంబడి పడేస్తే అలవాటై అక్కడే మకాం వేస్తుంటాయి.

# అద్దె గదుల అవస్థలు ఇంకెన్నాళ్లు?



పెద్దపల్లి: పెద్దపల్లిలో నూతన సమీకృత పాలనప్రాంగణం ప్రారంభోత్సవం చేసుకొని ఆరు నెలలు గడిచాయి. కానీ జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అద్దెభవనాల్లోనే కాలం వెల్లదీస్తున్నాయి. కొన్నింటిని కొత్త కలెక్టరేట్ భవనంలోకి తరలించగా మరికొన్ని మాత్రం అద్దెభవనాల్లోనే నిర్వహిస్తున్నారు. ఏళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో తరచు వివాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఆబ్కారీ శాఖ కా ర్యాలయం అద్దె 30 నెలలుగా చెల్లించకపోవడంతో ఇంటి యాజమాని తాళం వేయడంతో సమస్య వెలుగులోకి వచ్చింది. బిల్లులు చెల్లించకపోవడంతో పలు కార్యాలయాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేసిన సందర్భాలున్నాయి. జిల్లా ఆడిట్ కార్యాలయం విద్యుత్తు బిల్లు చెల్లించకపోవడంతో ఇంటి యజమానికి సంబంధించిన మీటర్‌కు కూడ విద్యుత్తు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకు న్నాయి. జిల్లా ఏర్పడడానికి ముందే పెద్దపల్లిలో రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. దీనికోసం ఎస్సారెస్పీ క్యాంపులోని ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. ఇక్కడే డ్రైవింగ్ ట్రాక్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ క్రమంలో కొత్తజిల్లాగా పెద్దపల్లి ఆవిర్భవించడంతో ఎస్సారెస్పీ క్యాంపులోని 20 ఎకరాల స్థలాన్ని జిల్లా సమీకృత భవనానికి కేటాయించారు. ఆర్టీవో కార్యాలయానికి ప్రత్యామ్నాయం చూయించడంలో జాప్యం జరుగుతుండడంతో అద్దెగదిలోనే చాలీచాలని వసతుల మధ్య కార్యాలయం నిర్వాహణ సాగుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఐదేళ్ల క్రితం స్థలాన్ని కొనుగోలు చేశారు. కార్యాలయం నిర్మాణం కోసం రూ.60 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. స్థలం దారి విషయంలో వివాదం ఏర్పడడంతో కొనుగోలు ప్రక్రియ రద్దయింది. పెద్దపల్లిలో విద్యుత్తు శాఖ సొంత భవనాల్లో కార్యాలయాలను నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టడంలో ముందుంది. అద్దెగదుల్లో నిర్వహించే డీఈ ఆపరేషన్, డీఈ కన్‌స్ట్రక్షన్, ఎమ్మార్టీ కార్యాలయాలను రాఘవపూర్ సబ్‌స్టేషన్‌లోని భవన సముదాయంలోకి తరలించారు. ఈఆర్వో కార్యాలయం కూడ సబ్‌డివిజన్ కార్యాలయం పై అంతస్తులోకి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం సర్కిల్ కార్యాలయం ఒక్కటే అద్దె భవనంలో కొనసాగుతుంది. దీన్ని కూడ రాఘవపూర్‌లో తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ భవనాల్లో నిర్వహించిన పలు కార్యాలయాలు సమీకృత కలెక్టరేట్ భవనంలోకి వెళ్లడంతో ఖాళీగా ఉన్న పాత భవనాల్లోకి మరికొన్ని శాఖల కార్యాలయాలను తరలిస్తున్నారు. అద్దెగదిలో నిర్వహించిన తూనికలు, కొలతల కార్యాలయం, ఆబ్కారీ సూపరింటెండెంట్ కార్యాలయాలను బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్చారు.

# నెత్తురోడుతున్న రహదారులు




కరీంనగర్ :ఒక్కక్షణం ఏమరుపాటుతో నిండు ప్రాణాలు బలవుతున్నాయి. అతివేగం.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలతో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్న వారితో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులకూ ముప్పు వాటిల్లుతోంది. తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయి. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడేళ్లలో 1648 ఘటనలు జరగగా, 595 మృతి చెందారు. కట్టారాంపూర్‌కు చెందిన ధరావత్ సంపత్(34) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుంచి నగునూర్ గోదాంకు వెళ్తుండగా ఎలబోతారం క్రాస్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. కరీంనగర్‌కు చెందిన సాయిబాబా(19) తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ–సుభాష్‌నగర్ ప్రాంతంలో ఆటోను తప్పించబోయి కింద పడిపోయాడు. ఎదురుగా వచ్చిన లారీ అతన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. కొండపల్కలకు చెందిన శ్రీకాంత్(28) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్తుండగా మానకొండూర్ ఖాదర్‌గూడెం సమీపంలో వెనక వచ్చిన బొలెరో ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. మానకొండూర్ మండలం రంగపేట స్టేజ్ వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. మండలంలోని ఈదులగట్టెపల్లికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి(36) అనే రైతు ద్విచక్రవాహనంపై కల్లెడకు వస్తుండగా రంగపేట వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మరో వాహనంపై ఉన్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలను నడపడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 2022లో మద్యం తాగి నడుపుతున్న 11,867 మందిని పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. వీరికి కోర్టు జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడపడంతో వీరేకాకుండా పాదచారులు, ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. 500 మీటర్ల రోడ్డు పరిధిలో ఏడాదికి సగటున ఒకటి అంతకంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే వాటిని బ్లాక్ స్పాట్లు గా నిర్ధారిస్తారు. రోడ్డు, భవనాల శాఖ, రవాణా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధిక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు.

# తనిఖీలపై దృష్టి.. జరిమానాలు జాస్తి



ఆసిఫాబాద్: జిల్లాలో వాహన పన్నుల వసూళ్లపై రవాణాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. చాలామంది వాహనదారులు పన్నులు చెల్లించకుండానే రోడ్లపై తిరుగుతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేలా అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పట్టుబడిన వాహనాలకు 200 శాతం జరిమానా విధిస్తుండటంతో యజమానులు లబోదిబోమంటున్నారు. వాణిజ్యపరంగా వాడే ప్రతి వాహనానికి మూడు నెలలకోసారి రోడ్డు ట్యాక్స్(పన్ను) చెల్లించాలి. ఇవే కాకుండా ఫిట్‌నెస్, హరితపన్ను ఇలా వివిధ రకాల ట్యాక్సులు ఉంటాయి. కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులకు పన్నులు చెల్లించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. రవాణా అధికారులు సైతం పెద్దగా పట్టించుకోకపోవడంతో తనిఖీలు చేయలేదు. సాధారణ పరిస్థితులు నెలకొన్నా.. చాలామంది పన్నులు చెల్లించకుండా తిప్పుతున్నారు. దీంతో అవి భారీగా పెరిగి.. వాహనదారులకు భారంగా మారాయి. లక్ష్యాల సాధన కోసం రవాణా అధికారులు రంగంలోకి దిగారు. సుమారు 8 నుంచి 10 మంది ఎంవీఐ, ఏఎంవీఐలు అన్ని మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను పట్టుకొని సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 165 కేసులు నమోదు చేసి రూ.9,16,215 బకాయిలు వసూలు చేశారు. జిల్లాలో వాణిజ్యపరంగా తిప్పుతున్న అన్నిరకాల వాహనాల్లో 2669 పన్నులు చెల్లించకుండా తిరుగుతున్నట్లు రవాణా అధికారులు గుర్తించారు. వాటిపై రూ.1.74 కోట్లు పన్ను బకాయిలు ఉన్నాయి. రవాణా అధికారులు మండలాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వాహనదారుడు స్వచ్ఛందంగా వచ్చి చెల్లిస్తే.. బకాయితో పాటు 50శాతం కడితే సరిపోతుంది. రూ.వెయ్యి పన్ను బకాయి ఉంది. స్వచ్ఛందంగా చెల్లిస్తే రూ.1500 కట్టాలి. అదే అధికారుల తనిఖీల్లో పట్టుబడితే రూ.మూడు వేలు (200 శాతం పెనాల్టీ) చెల్లించాల్సి వస్తుంది. పన్ను పెండింగ్‌లతో బీమా పరిహారం పొందడంలోనూ ఇబ్బందులు తప్పవు. వాహనానికి బీమా గడువు ఉన్నా.. పన్ను బకాయి ఉండి అది ప్రమాదానికి గురైతే పెద్ద మొత్తంలో కాకుండా రూ.లక్షలోపు వరకు మాత్రమే పరిహారం పొందే అవకాశం ఉంటుంది. అంతకుమించి ఉంటే నష్టపోవాల్సి వస్తుంది. అధికారులకు చిక్కకుండా కొన్ని రోజులు ప్రయత్నం చేసినా.. అది ఏనాటికైనా మనకే ఇబ్బందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# నిరంతర సేవలు... జాతీయ స్థాయి గుర్తింపు




కోనరావుపేట: వైద్యులు, సిబ్బంది నిరంతర శ్రమకు ఫలితం దక్కింది. సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. దీంతో జిల్లా యంత్రాంగం నుంచి మన్ననలు పొందారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో పాటు రోగులకు నాణ్యతా ప్రమాణాలతో 24 గంటలూ వైద్యం అందించేందుకు కేంద్రం ప్రభుత్వం ఎన్‌క్వాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం 90 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్)కు ఎంపికయ్యే విధంగా జిల్లా అధికారుల దగ్గర నుంచి సిబ్బంది వరకు అంతా శ్రమించారు. గత ఆరు నెలలుగా జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ వచ్చారు. కలెక్టర్ అనురాగ్ జయంతి తరచూ పర్యవేక్షిస్తూ సలహాలు, సూచనలు చేశారు. కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది మౌలిక వసతుల కల్పనకు, నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలను రోగులు, గర్భిణులు, చిన్నారులకు అందించటానికి నిరంతరం కృషి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు, ఆసుపత్రి శుభ్రత, తాగు నీటి సరఫరా, నిరంతర విద్యుత్తు, ఫర్నిచర్, ఆరోగ్య కేంద్రంలో అందించే సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే చార్టులను గోడలపై ప్రదర్శించారు. గ్రామాల వారీగా గర్భిణుల గుర్తింపు దగ్గర నుంచి కాన్పు జరిగే వరకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు నిరంతరం వారికి సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గత డిసెంబర్ 26, 27 తేదీల్లో కేంద్ర బృందం సందర్శించింది. పలు విభాగాల్లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసింది. ఓపీ, ఇన్‌పేషెంట్, కాన్పులు, మందుల నిల్వల రికార్డు, ఆసుపత్రి, పరిసరాల పరిశుభ్రత, ఔషధ మొక్కల పెంపకం, 8 ఆరోగ్య ఉప కేంద్రాల్లో కేంద్రం అమలు చేస్తున్న 14 జాతీయ కార్యక్రమాలు, మలేరియా, కుష్ఠు, క్షయ, నులిపురుగుల నివారణ, బోదకాలు, హెచ్ఐవీ, మాతాశిశు సంరక్షణ, పొగాకు నిషేధం, అసంక్రమిత వ్యాధుల నివారణ, చెవుడు, అంధత్వం, మానసిక రోగం గుర్తింపు, చిన్నారులకు టీకాల పంపిణీతో 54 రకాల పరీక్షలకు సంబంధించిన రోగుల సేవలు, రికార్డులు సాధారణ పర్యవేక్షణపై విడివిడిగా సర్వే చేశారు. సేవలపై వైద్య సిబ్బందికి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కేంద్ర వైద్య బృందం నిర్వహించిన సర్వేలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 90 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. దీంతో మూడేళ్ల పాటు ఆసుపత్రి అభివృద్ధికి అదనంగా నిధులు రానున్నాయి.

# దండిగా దిగుబడి.. కొనుగోళ్లు లేవండి



అలంపూర్: ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నలకు దిగుబడి అధికంగా రావడంతో ఆనందపడు తున్నా.. ఆ పంటను అమ్ముకునేందుకు అవస్థలు ఎదురవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో 5 ఎకరాలకు మాత్రమే అనుమతి ఇవ్వడంతో రైతులు అవస్థలు ఎదురవుతున్నాయి. జిల్లాలో దాదాపు 15 వేల ఎకరాల్లో పప్పుశనగ సాగు చేశారు. ప్రస్తుతం సంబంధిత ప్రాథమిక సహకార కేంద్రాల్లో పప్పుశనగ కొనుగోళ్లు చేసేందుకు ప్రభుత్వం అనుమతి కల్పించింది. జిల్లాలో 8 కేంద్రాల్లో కొనుగోలు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులు వెల్లడించారు. అయితే రైతుల నుంచి ఎకరాకు కేవలం 5 క్వింటాళ్లు పప్పుశనగ మాత్రమే కొనుగోలు చేయాలని, 5 ఎకరాల వరకు మాత్రమే పరిమితి విధించారు. కేవలం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అధికారులు నిబంధన పెట్టడంతో రైతులకు సమస్యగా మారింది. సాగులో 25 శాతం మాత్రమే కొనుగోలు.. : ప్రస్తుతం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.5,335 ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.4,500 వరకు ఉంది. ఈ ఏడాది రైతులకు పప్పుశనగ దిగుబడి ఎకరాకు దాదాపు 9 నుంచి 11 క్వింటాళ్ల వరకు వచ్చింది. కానీ ప్రభుత్వం కొనుగోలు చేసేది అయిదు క్వింటాళ్లు కావడంతో మిగతా పప్పుశనగ ఎక్కడ అమ్ముకోవాలో దిక్కు తెలియని పరిస్థితి అన్నదాతలకు నెలకొంది.

# కోతుల హల్‌చల్‌తో భయాందోళన

కల్వకుర్తి:వెల్దండతో పాటు చెర్కూర్, కుప్పగండ్ల, పెద్దాపూర్, తదితర గ్రామాల్లో రోజురోజుకు వానరాలు స్వైరవిహారం చేస్తూ భయాందోళన కలిగిస్తున్నాయి. గుట్టల్లో, శివారు పొలాల్లో ఉండే కోతులకు ఆహారం దొరక్కపోవడంతో గ్రామాల్లోకి చేరుకొని ఇళ్లలోకి చొరబడుతున్నాయి. పిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి. వెల్దండలో గుంపులుగా సంచరిస్తుండటంతో పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కోతులు పట్టేవారిని పిలిపించి రెండేళ్ల క్రితం రూ.3లక్షల మేర ఖర్చు చేసి పట్టుకొని నల్లమల్ల అడవుల్లో వదిలారు. కోతులు పట్టేవారిని నుంచి తప్పించుకున్న నాలుగైదు కోతులతో వాటి సంతతి మ ళ్లీ గణనీయంగా పెరిగింది. ప్రజలపై నిత్యం దాడులకు పాల్పడుతున్నాయి. గ్రామాల్లోని ఇళ్లతోపాటు కోతులు పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, వసతిగృహాలు, ప్రభుత్వ కార్యాలయలు, బస్టాండ్ ప్రాంతాల్లో తిష్ఠ వేస్తూ బీభత్సం సృష్టిస్తూ గాయపరుస్తున్నాయి. దీంతో కొందరు ఆసుపత్రి పాలైన ఘటనలున్నాయి. ఇళ్లలో కనీసం పూలు, పండ్ల మొక్కలు పెంచుకోలేని పరిస్థితి నెలకొంది. పొలాల్లో, పెరట్లో కూరగాయలు పండించుకోలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు వెళ్లేంత వరకు తలుపులు వేసుకుని ఇళ్లు, తరగతి గదుల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. ప్రతి రోజు కొందరు టపాసులు పేల్చుతూ కోతులను పంపిస్తున్నారు. ఒక్కో కోతిని పట్టుకోవాలంటే రూ.300 వరకు ఖర్చు అవుతోంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే పంచాయతీల్లో నిధుల్లేవని కోతులు పట్టేందుకు ఎక్కడ నుంచి నుంచి డబ్బులు తేవాలంటూ ప్రజాప్రతినిధులు చేతులెత్తేస్తున్నారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**